మహర్దశ ఎప్పుడు?


మహదేవపూర్ - కాళేశ్వరం మధ్య విస్తరణకు నోచని రహదారి

- జాతీయ రహదారి-353 విస్తరణ పనుల్లో జాప్యం
- కాళేశ్వరం-మహదేవపూర్ నేషనల్ హైవేపై అలసత్వం
- 17 కిలో మీటర్ల రోడ్డు నిర్మాణానికి కలగని మోక్షం
- ప్రధాని మోదీ శంకుస్థాపన చేసి రెండేళ్లయినా ప్రారంభంకాని వైనం

మహదేవపూర్, అక్టోబరు 23 (ఆంధ్రజ్యోతి): జాతీయ రహదారి-353కి మహర్దశ పట్టడం లేదు. మహదేవపూర్-కాళేశ్వరం మధ్య ఉన్న ఈ రోడ్డు నిర్మాణానికి నోచుకోవడం లేదు. అనుమతులు, సర్వేల పేరిట కాలయాపన చేస్తున్నారు. తెలంగాణ-మహారాష్ట్రలను అనుసంధానం చేసే ఈ రహదారికి మోక్షం ఎప్పుడు కలుగుతుందోననే ఆవేదన సర్వత్రా వ్యక్తమవుతోంది. ఈహైవే పూర్తయితే కాళేశ్వరం వద్ద గోదావరిపై అంతర్రాష్ట్ర వంతెన మీదుగా మహారాష్ట్రతోపాటు ఛత్తీస్‌గఢ్‌కు కూడా రాకపోకలు సులభతరం అవుతాయి.

జాతీయ రహదారి-353 ఉమ్మడి వరంగల్ జిల్లాలో కాళేశ్వరం నుంచి మొదలై ఆత్మకూరు మండలం గుడెప్పాడ్ వరకు ఉంటుంది. సుమారు 101 కిలోమీటర్లు ఇది నిర్మితవుతోంది. గుడెప్పాడ్ నుంచి మహదేవపూర్ వరకు విస్తరణ పనులు మూడేళ్ల క్రితమే పూర్తయ్యాయి. కాళేశ్వరం - మహదేవపూర్ వరకు 17 కిలో మీటర్ల మేర రూ. 163 కోట్లతో చేపడుతున్న పనులు మాత్రం పెండింగ్‌లో ఉన్నాయి. 2022 నవంబరు 12న రామగుండం ఎరువుల కర్మాగారాన్ని ప్రారంభించిన ప్రధాని నరేంద్రమోదీ అదే రోజు కాళేశ్వరం - మహదేవపూర్ జాతీయ రహదారికి కూడా శంకుస్థాపన చేశారు. రెండేళ్లు కావస్తున్నా పనులు ప్రారంభం కావడం లేదు. మహదేవపూర్- కాళేశ్వరం వంతెవన వరకు విస్తరణ పనులు చేపట్టాల్సి ఉంది. పనులు పెండింగ్‌లో ఉండటంతో ఈ రహదారి మొత్తం గుంతలమయంగా మారింది. దీంతో తాత్కాలిక మరమ్మతులతోనే సరిపెడుతున్నారు. దీని మార్గమధ్యలోని కుదురుపల్లి వద్ద వంతెన భారీ వర్షాలకు దెబ్బతిని ప్రమాదకరంగా మారింది. దీంతో నిత్యం వేలాదిగా కాళేశ్వరం పుణ్యక్షేత్రానికి తరలివచ్చే భక్తులకు అవస్థలు తప్పడం లేదు. అలాగే మహారాష్ట్ర, ఛత్తీస్‌గఢ్‌కు పెద్ద సంఖ్యలో తిరిగే వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు.


మహదేవపూర్- కాళేశ్వరం రహదారి వెంట చెట్లు

7,800 చెట్లకు విఘాతం

జాతీయ రహదారిని 22 మీటర్ల వరకు విస్తరించాలని తొలుత నిర్ణయించారు. అయితే.. పెద్ద సంఖ్యలో చెట్లు కోల్పోవాల్సి వస్తుందని 17 మీటర్ల వరకే దీన్ని పరిమితం చేస్తూ అటవీ శాఖ నిర్ణయించింది. ఈ క్రమంలో విస్తరణలో కోల్పోనున్న చెట్లకు నంబరింగ్ కూడా వేశారు. సుమారు 7800 చెట్లు కోల్పోతున్నట్లు అంచనా వేశారు. వాటికి పరిహారం కూడా చెల్లించాల్సి ఉంది. 22 హెక్టార్ల స్థలాన్ని అటవీశాఖకు అప్పగించేందుకు చిట్యాల, రేగొండ ప్రాంతాల్లో ప్రభుత్వ స్థలాలను గుర్తించినట్లు సమాచారం. పూర్తి స్థాయిలో అటవీ శాఖ అనుమతులు రాకపోవడంతో ఇబ్బందులు ఎదురవుతున్నాయి.

పనులు ప్రారంభమయ్యేలా చూస్తాం
- మనోహర్, నేషనల్ హైవే అథారిటీ ఈఈ

కాళేశ్వరం- మహదేవపూర్ మధ్య 17 కిలోమీటర్ల జాతీయ రహదారి నిర్మాణ పనులు త్వరలోనే ప్రారంభించేలా ప్రత్యేక చర్యలు చేపడతాం. అటవీశాఖ తరఫున రహదారి విస్తరణలో కోల్పోయే చెట్ల పరిశీలన కొనసాగుతోంది. త్వరలోనే జాతీయ రహదారి పనులు ప్రారరంభమవుతాయి.

క్రెచ్ సెంటర్ల నిర్వహణలో సవరణలు చేయాలి

ములుగు కలెక్టర్‌ను కోరిన టీఎన్‌జీవోలు


కలెక్టర్‌కు వినతిపత్రం అందిస్తున్న టీఎన్‌జీవో, అంగన్‌వాడీ నాయకులు

ములుగు, అక్టోబరు 23 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో నూతనంగా ఏర్పాటు చేస్తున్న క్రెచ్ సెంటర్ల నిర్వహణలో సవరణలు చేయాలని, ప్రస్తుతం అంగన్‌వాడీలలో పనిచేస్తున్న టీచర్లు, ఆయాలకు ఎలాంటి బాధ్యతలు అప్పగించొద్దని టీఎన్‌జీవోస్ జిల్లా అధ్యక్షుడు పోలు రాజు కోరారు. బుధవారం సాయంత్రం ఆయన ఆధ్వర్యంలో అంగన్‌వాడీ సంఘాల అధ్యక్షురాలు ఎనగందుల సునీత, పలువురు అంగన్‌వాడీ వర్కర్లు కలెక్టర్ టీఎస్.దివాకరను కలిసి వినతిపత్రం సమర్పించారు. అంగన్‌వాడీ కేంద్రాల నిర్వహణతో పాటు రెండు రకాల యాప్‌లలో గర్భిణులు, బాలింతలు, చిన్నపిల్లల వివరాలను నమోదుచేసే బాధ్యతలు నిర్వర్తిస్తున్న టీచర్లపై అదనపు భారం మోపొద్దని కోరారు. దీనిపై కలెక్టర్ మాట్లాడుతూ క్రెచ్ సెంటర్లపై ప్రభుత్వం నుంచి మార్గదర్శకాలు అందలేదన్నారు. కలెక్టర్‌ను కలిసిన వారిలో అంగన్‌వాడీ సంఘం నాయకులు సరోజ, భాగ్య, దేవిక, సుభద్ర, టీఎన్‌జీవోఎస్ ఉపాధ్యక్షురాలు జి.రమ ఉన్నారు.

ఏక్ పోలీస్ విధానాన్ని అమలు చేయాలి

- చల్వాయి ఐదో బెటాలియన్ ఎదుట కానిస్టేబుల్స్ కుటుంబాల నిరసన
- సెలవులు మంజూరు చేయాలని డిమాండ్


జాతీయ రహదారిపై రాస్తారోకో చేస్తున్న కానిస్టేబుళ్ల కుటుంబ సభ్యులు

గోవిందరావుపేట, అక్టోబరు 23(ఆంధ్రజ్యోతి): తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాల మాదిరిగా తెలంగాణలో ఏక్ పోలీస్ విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేస్తూ మండలంలోని చల్వాయి టీజీఎస్‌పీ 5వ బెటాలియన్ ఎదుట కానిస్టేబుల్స్ కుటుంబాల సభ్యులు బుధవారం నిరసనకు దిగాయి. ప్లకార్డులు, ఫ్లెక్సీలను ప్రదర్శిస్తూ 63 జాతీయ రహదారిపై ర్యాలీ నిర్వహించారు. పలువురు కానిస్టేబుళ్ల భార్యలు తమ చంటి పిల్లలతో కలిసి ఆందోళనలో పాల్గొన్నారు. టీజీఎస్‌పీ కానిస్టేబుళ్లకు నెలలో నాలుగు రోజులు మాత్రమే సెలవులు ఇవ్వడంతో కుటుంబాలు మానసిక వేదనకు గురవుతున్నాయని తెలిపారు. ఇంటి వద్ద ఉన్న వృద్ధ తల్లిదండ్రులను చూసుకునే వారు లేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. తమ భర్తలు శ్రమదోపిడీ, పని ఒత్తిడికి గురవుతున్నారని, 26రోజులు కుటుంబాలకు దూరంగా ఉండటంతో తమ పిల్లలు వారిని గుర్తుపట్టలేని దుస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. లా అండ్ ఆర్డర్ విధులకు దూరంగా ఉంటూ బెటాలియన్‌కే పరిమితమవు తున్న కానిస్టేబుళ్లను ప్రభుత్వం గుర్తించాలన్నారు. కుటుంబాలతో కలిసి ఉండే విధంగా చొరవ తీసుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని కోరారు. విషయం తెలుసుకున్న పస్రా సీఐ తమ సిబ్బందితో కలిసి రాస్తారోకో ప్రాంతానికి చేరుకున్నారు. మహిళలకు నచ్చజెప్పి ఆందోళనను విరమింపజేశారు. సుమారు అరగం టపాటు రాస్తారోకో కొనసాగడంతో భారీగా వాహనాలు నిలి చిపోయాయి.

స్కాలర్‌షిప్‌లు విడుదల చేయాలి

- ఏబీవీపీ ఆధ్వర్యంలో రాస్తారోకో


జాతీయ రహదారిపై రాస్తారోకో చేస్తున్న ఏబీవీపీ నాయకులు

ములుగు కలెక్టరేట్, అక్టోబరు 23 (ఆంధ్రజ్యోతి): పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ ఏబీవీపీ ఆధ్వర్యంలో విద్యార్థులు బుధవారం ములుగులోని జాతీయ రహదారిపై రాస్తారోకో చేపట్టారు. ఈసందర్భంగా సంఘం జిల్లా కన్వీనర్ మమన్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో పాలకులు మారినా ప్రజల బతుకులు మారడంలేదన్నారు. గత పాలకులు విద్యారంగాన్ని పూర్తిగా విధ్వంసం చేస్తే ప్రస్తుత ప్రభుత్వం కూడా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని మండిపడ్డారు. స్వయంగా సీఎం రేవంత్‌రెడ్డి పర్యవేక్షిస్తున్న విద్యారంగానికి ప్రాధాన్యం ఇవ్వకపోవడం చూస్తుంటే సర్కారు ఎంత చిత్తశుద్ధి ఉందో ఇట్టే అర్థమవుతోందని వ్యాఖ్యానించారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి పెండింగ్‌లో ఉన్న 7,500 కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. లేనట్లయితే ఆందోళన కార్యక్రమాలను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు అఖిల్, శ్రీనాథ్, సాయిరాం, మహేష్, రోహిత్, తదితరులు పాల్గొన్నారు.

సింగరేణిలో విజిలెన్స్ అధికారుల ఆరా?

కాకతీయఖని, అక్టోబరు 23 (ఆంధ్రజ్యోతి): సింగరేణి భూపాలపల్లి ఏరియాలో వస్తున్న పలు అవినీతి ఆరోపణలపై విజిలెన్స్ అధికారులు ఆరా తీస్తున్నట్లు సమాచారం. అనుమానాలు ఉన్న వ్యక్తులను మూడు రోజులపాటు రహస్యంగా విచారిస్తున్నట్లు తెలుస్తోంది. సోమవారం నలుగురు విజిలెన్స్ అధికారులు, మంగళవారం 11 మంది, బుధవారం ఆరుగురు అధికారులు తమకు కావాల్సిన సమాచారాన్ని పలువరి వద్ద నుంచి అడిగి తెలుసుకుంటున్నట్లు తెలిసింది. అయితే.. ఏరియాలో క్వార్టర్లు, అద్దె వాహనాల టెండర్స్, డిప్యూటేషన్లు తదితర అంశాలపై వస్తున్న ఆరోపణలపై విచారణ చేస్తున్నట్లు సమాచారం. గెస్ట్‌హౌజ్‌తో పాటు వివిధ కార్యాలయా లు, పలు సింగరేణి క్వార్టర్లు, గనుల వద్ద ఆర్థిక లావాదేవీలు జరుగుతున్నట్లు అనుమానాలు వ్యక్తం చేస్తూ సంబంధిత ఉద్యోగులను విచారించినట్లు సమాచారం. అలాగే పలువురు అధికారుల డ్రైవర్ల గురించి ఆరా తీసినట్లు తెలుస్తోంది.

మేడారం హుండీ ఆదాయం
26.81 లక్షలు

- మే నుంచి అక్టోబరు వరకు వచ్చిన కానుకల లెక్కింపు
- వనదేవతలను భారీగా దర్శించుకున్న భక్తులు
- గద్దెల వద్ద రద్దీ

6


వనదేవతలను దర్శించుకుంటున్న భక్తులు

లోన్లు ఇచ్చినోళ్లు వచ్చిన్రు..

- కాళేశ్వరం ప్రాజెక్టును సందర్శించిన కేఐపీసీఎల్ బ్యాంకర్లు
- విచారణ కొనసాగుతుండగానే పరిశీలన
- బ్యారేజీలు, పంప్‌హౌజ్ ప్రస్తుత పరిస్థితులపై ఆరా!


మేడిగడ్డ బ్యారేజీ వద్ద కన్సార్టియం బ్యాంకుల ప్రతినిధులు

మహదేవపూర్ రూరల్ (ఆంధ్రజ్యోతి)/మహదేవపూర్, అక్టోబరు 23 (ఆంధ్రజ్యోతి): కాళేశ్వరం ప్రాజెక్టును కేఐపీసీఎల్ (కాళేశ్వరం ఇరిగేషన్ ప్రాజెక్టు కార్పొరేషన్ లిమిటెడ్) కన్సార్టియం బ్యాంకు ప్రతినిధులు బుధవారం సందర్శించారు. మేడిగడ్డ, అన్నారం బ్యారేజీలతో పాటు కన్నెపల్లి పంప్‌హౌజ్‌ను పరిశీలించారు. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంపై ఓవైపు విచారణ జరుగుతుండగానే రుణాలు ఇచ్చిన బ్యాంకుల ప్రతినిధులు బ్యారేజీలు, పంప్‌హౌజ్‌లు సందర్శించడం ప్రాధాన్యం సంతరించుకుంది. కన్సార్టియం బ్యాంకులైన పంజాబ్ నేషనల్ బ్యాంక్, యూనియన్ బ్యాంక్, బ్యాంక్ ఆఫ్ బరోడా, పంజాబ్ అండ్ సింధ్ బ్యాంక్, కెనరా బ్యాంకుతోపాటు మరో ఆరు బ్యాంకుల ప్రతినిధులు బ్యారేజీలు, పంప్‌హౌజ్ ప్రస్తుత పరిస్థితులపై ఆరా తీసి వివరాలను నమోదు చేసుకున్నట్లు సమాచారం. కన్సార్టియం బ్యాంకుల ప్రతినిధులు విడుతల వారీగా బ్యారేజీలు, పంప్‌హౌజ్‌లు సందర్శించి ఎప్పటికప్పుడు అక్కడున్న పరిస్థితుల ఆరా తీసి వెళ్తుంటారని తెలిసింది. అందులో భాగంగానే బుధవారం బ్యాంకర్లు మేడిగడ్డ, అన్నారం బ్యారేజీలు, కన్నెపల్లి పంప్‌హౌజ్‌ను సందర్శించినట్లు ఇంజనీర్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కన్సార్టియం బ్యాంకుల ప్రతినిధులు శ్రీనివాస రెడ్డి, మోహన్ శరత్, వివేక్, ప్రవీణ్ కుమార్ వర్మతోపాటు కేఐపీసీఎల్ డిప్యూటీ చీఫ్ అకౌంట్స్ అధికారి జైనుల్లాహ్, ఈఈ తిరుపతిరావు, డీఈ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

వైద్య సిబ్బందిని దూషించారని
నలుగురిపై కేసు

క్రైం కార్నర్

కాటారం, అక్టోబరు 23(ఆంధ్రజ్యోతి): ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యురాలు మౌనిక, వైద్య సిబ్బందిని మద్యం మత్తులో దూషించారనే ఆరోపణల నేపథ్యంలో నలుగురిపై కేసు నమోదు చేసినట్టు ఎస్సై అభినవ్ తెలిపారు. దగ్గు మందు కావాలని ఉద్దేశపూర్వకంగానే ఆదివారం రాత్రి పీహెచ్‌సీకి వచ్చి తనతోపాటు సిబ్బందిని రామిళ్ల కిరణ్, ఉప్పు సంతోష్, దుర్గారావు, రాజవర్ధన్ అనే వ్యక్తులు అసభ్యపదజాలంతో దూషించారని వైద్యులు మౌనిక ఫిర్యాదు చేశారని పేర్కొన్నారు. దీంతో నలుగురిపై కేసు నమోదు చేశామని ఎస్సై తెలిపారు.

మునిసిపల్ భవనంలో షార్ట్‌సర్క్యూట్

- భద్రపరిచిన సామగ్రి దగ్ధం


కాలి ముద్దగా మారిన బ్లీచింగ్ పౌడర్

భూపాలపల్లి కృష్ణకాలనీ, అక్టోబరు 23 (ఆంధ్రజ్యోతి): భూపాలపల్లి పట్టణ పరిధి జంగేడులోని మునిసిపల్ పారిశుధ్య సిబ్బంది ఉపయోగిస్తున్న తాత్కాలిక భవనంలో బుధవారం విద్యుత్ షార్ట్‌సర్క్యూట్ అయ్యింది. మంటలు చెలరేగి భవనంలో ఉన్న 20 బస్తాల బ్లీచింగ్ పౌడర్, సుద్ద, చీపురు కట్టలు, అటెండెన్స్ రిజిస్టర్, బయోమెట్రిక్ మిషన్, తడి, పొడి చెత్త డబ్బాలు కాలిపోయాయి. ప్రమాదం జరిగిన వెంటనే స్థానికులు ఫైరింజన్‌కు సమాచారం అందించారు. అగ్నిమాపక శాఖ సిబ్బంది పి.సత్తయ్య, ఎస్. నరేందర్, డి. లక్ష్మణ్‌రావు, నవీన్‌కుమార్ అక్కడకు చేరుకొని మంటలను ఆర్పి వేశారు. దీంతో పెను ప్రమాదం తప్పింది.

రేపు అడ్వాన్స్ టెక్నాలజీ కోర్సులో ప్రవేశాలకు ఎంపికలు

వివరాలు వెల్లడించిన ఐటీడీఏ పీవో చిత్రామిశ్రా

మహబూబాబాద్ ఎడ్యుకేషన్, అక్టోబరు 23 (ఆంధ్రజ్యోతి) : మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని గిరిజన భవన్‌లో ఈ నెల 25న అడ్వాన్స్ టెక్నాలజీ కోర్సుల్లో ప్రవేశాల ఎంపికలు ఉంటాయని ఏటూరునాగారం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి చిత్రామిశ్రా బుధవారం తెలిపారు. సమగ్ర గిరిజనాభివృద్ధి సంస్థ ఏటూరునాగారంలో ఆధ్వర్యంలో ఉమ్మడి వరంగల్ జిల్లా పరిధిలో పదో తరగతి ఉత్తీర్ణులైన గిరిజన బాల, బాలికలు 2024-25 విద్యాసంవత్సరంలో అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ కోర్సుల్లో ప్రవేశాలకు ఎంపికలు నిర్వహిస్తామన్నారు. మ్యాన్‌ఫాక్చరింగ్ ప్రాసెస్ కంట్రోల్, ఆటోమేషన్, ఇండస్ట్రియల్ రొబోటిక్స్, డిజిటల్ మ్యాన్ ఫాక్చరింగ్ టెక్నీషియన్, ఆర్టిజన్ యూజింగ్ అడ్వాన్స్ టూల్స్, బేసిక్ డిజైనర్ అండ్ వర్చువల్ వెరిఫైర్, అడ్వాన్స్ సి.యన్‌సి., మిషనింగ్ టెక్నీషియన్, మెకానిక్ ఎలక్ట్రిక్ వెహికిల్స్ తదితర కోర్సుల్లో కాలపరిమితి ఏడాది నుంచి 2 ఏళ్ల వరకు శిక్షణ ఉంటుందన్నారు. మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని గిరిజన భవనల్‌లో ఈ నెల 25, ములుగు జిల్లా కేంద్రంలోని గిరిజన భవన్‌లో 26న ప్రవేశాలకు ఎంపికలుంటాయని తెలిపారు. అర్హులైన, ఆసక్తిగల అభ్యర్థులు టెన్త్ మెమో, కుల ధ్రువీకరణ పత్రం, బోనఫైడ్ సర్టిఫికెట్, టీ.సీ, ఆధార్ కార్డులతో ఆయా సెంటర్లలో హాజరుకావాలని సూచించారు. ఈ అవకాశాన్ని ఉమ్మడి వరంగల్ జిల్లా గిరిజన బాల, బాలికలు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

సార్వత్రిక విద్య ఎంతో సులభతరం

ఓపెన్ స్కూల్స్ ఉమ్మడి వరంగల్ జిల్లా కోఆర్డినేటర్ శంకర్‌రావు



ఓపెన్ స్కూల్స్ పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న ఉమ్మడి వరంగల్ జిల్లా కోఆర్డినేటర్ శంకర్‌రావు, ఉపాధ్యాయులు

భూపాలపల్లి టౌన్, అక్టోబరు 23 (ఆంధ్రజ్యోతి) : సార్వత్రిక విద్య ఇప్పుడెంతో సులభమైందని ఓపెన్‌స్కూల్స్ ఉమ్మడి వరంగల్ జిల్లా కోఆర్డినేటర్ మురాల శంకర్‌రావు అన్నారు. తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న టెన్త్, ఇంటర్‌లలో ప్రవేశాలపై ప్రచారం చేయడానికి రూపొందించిన పోస్టర్‌ను భూపాలపల్లి పట్టణ పరిధి జంగేడులోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆయన బుధవారం ఆవిష్కరించారు. సామాజికంగా, ఆర్థికంగా వెనుకబడిన వర్గాలు మహిళలు, వివిధ వృత్తి పనులవారు తమకు ఇష్టమైన సబ్జెక్టులను ఎంచుకుని ప్రతి ఆదివారం తరగతులకు హాజరు కావచ్చని తెలిపారు. టెన్త్, ఇంటర్‌లో ప్రవేశాల కోసం దరఖాస్తు చేసుకొనేందుకు ఈ నెల 31 వరకు అవకాశం ఉందని, దీనిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు చిలువేరు అశోక్, అసిస్టెంట్ కోఆర్డినేటర్ సామంతుల వీరన్న, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

వనదేవతల హుండీ ఆదాయం రూ.26.81 లక్షలు

మేడారం, అక్టోబరు 23 (ఆంధ్రజ్యోతి): ములుగు జిల్లా తాడ్వాయి మండలం మేడారం వనదేవతలకు భక్తులు సమర్పించిన కానుకల లెక్కింపు కార్యక్రమం బుధవారం జరిగింది. దేవాదాయ ధర్మాదాయ శాఖ అధికారులు, పూజారుల సమక్షంలో పోలీసుల భద్రత నడుమ నిర్వహించారు. మేడారం కార్యనిర్వహణాధికారి రాజేంద్రం ఆధ్వర్యంలో దేవస్థాన సమావేశ షెడ్డులో సేవా సమితి సిబ్బంది హుండీలను లెక్కించారు. సమ్మక్క పది హుండీల్లో రూ. 13,85,398, సారలమ్మ పది హుండీల్లో రూ. 12,09, 392, పగిడిద్దరాజు హుండీలో రూ. 47,331, గోవిందరాజు హుండీలో రూ. 39,519 సమకూరాయని రాజేంద్రం తెలిపారు. మొత్తంగా 22 హుండీల్లో కలిపి రూ. 26,81,640 వనదేవతలకు భక్తులు కానుకలుగా సమర్పించారన్నారు. ఇవి 2024 27మే నుంచి 2023 అక్టోబరు 2024 వరకు వచ్చిన కానుకలని తెలిపారు. ఈ ఆదాయం మొత్తాన్ని తాడ్వాయి కెనరా బ్యాంకులో దేవస్థానం ఖాతాలో జమ చేసినట్లు పేర్కొన్నారు. లెక్కింపు సందర్భంగా సీలు తొలగించిన 22హుండీల స్థానంలో మరో 22హుండీలకు అధికారుల, పూజారుల సమక్షంలో సీలు వేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పూజారుల సంఘం అధ్యక్షుడు సిద్దబోయిన జగ్గారావు, ఉపాధ్యక్షుడు సారయ్య, స్వామి సంఘం సభ్యులు రమేష్, రఘుపతిరావు, పూజారులు స్వామి, భోజారావు, నర్సింగరావు, మునీందర్, కృష్ణయ్య, యువరాజు, కిరణ్, జనార్దన్, రమేష్, దేవాదాయ శాఖ అధికారులు క్రాంతి కుమార్, మధు, రఘుపతిరావు, రాజేశ్వర్‌రావు, వీరన్న, కవిత, జగదీశ్, సంపత్ తదితరులు పాల్గొన్నారు.

వనదేవతల గద్దెల వద్ద రద్దీ

మేడారంలో బుధవారం భక్తుల సందడి నెలకొంది. వనదేవతల గద్దెల వద్ద రద్దీగా మారాయి. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు సమ్మక్క, సారలమ్మ, పగిడిద్దరాజు, గోవిందరాజుల దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. ముందుగా జంపన్నవాగులో పుణ్యస్నానాలు ఆచరించి, గద్దెలకు చేరుకున్నారు. పూలు, పండ్లు, చీరె, సారె, బంగారంతో తల్లులకు మొక్కులు సమర్పించారు. సుమారు పదివేల మందికి పైగా భక్తులు అమ్మవార్లను దర్శించుకున్నట్లు దేవాదాయ శాఖ అధికారులు పేర్కొన్నారు.



వనదేవతల కానుకలను లెక్కిస్తున్న సేవా సిబ్బంది

వాన నీటిని ఒడిసి పట్టాలి

- కేంద్ర జలశక్తి మంత్రిత్వ శాఖ అదనపు కార్యదర్శి శుభోత్ యాదవ్
- గంగాపూర్, నాగిరెడ్డిపల్లిలో నిర్మాణాల పరిశీలన



గంగాపూర్‌లో వివరాలు తెలుసుకుంటున్న శుభోత్ యాదవ్

బచ్చన్నపేట, అక్టోబరు 23 (ఆంధ్రజ్యోతి): వర్షపు నీటిని ఒడిసిపట్టే ప్రక్రియలు కొనసాగించినప్పుడే భావితరాలకు భూగర్భ జలాలు అడుగంటి పోకుండా అందించగలుగుతామని కేంద్ర జలశక్తి మంత్రిత్వశాఖ అడిషన్ సెక్రటరీ శుభోత్ యాదవ్ అన్నారు. బుధవారం బచ్చన్నపేట మండలం గంగాపూర్, నాగిరెడ్డిపల్లి గ్రామాల్లో ఆయన పర్యటించారు. 2019-20 సంవత్సరంలో కేంద్ర జలశక్తి మంత్రిత్వ శాఖ నుంచి రూ. 2.50 కోట్లతో గంగాపూర్, నాగిరెడ్డిపల్లి, పడమటికేశ్వాపూర్ గ్రామాల శివారుల్లో ఆరు చెక్‌డ్యాంలు, ఎనిమిది పీజో మీటర్ బోరుబావులు, ఒక భూగర్భ చెక్‌డ్యాం నిర్మాణం, 18 బోర్‌వెల్ రీచార్జ్ బావులు వేశారు.

వాటి ఫలితాలు ప్రస్తుతం ఎలా ఉన్నాయనే విషయం తెలుసుకోవటానికి శుబోత్ యాదవ్, రాష్ట్ర, జిల్లా అధికారుల బృందంతో కలిసి పర్యటించి, పరిశీలించారు. దేశవ్యాప్తంగా ఇలాంటి ప్రాజెక్టులు ఏపీ, మహారాష్ట్ర, రాజస్థాన్ రాష్ట్రాల్లో మరో మూడు చోట్ల చేపట్టగా, ఇక్కడ విజయవంతం అయినట్టు తెలిపారు. ఇందుకు అనుకూలించిన పరిస్థితులపై అధ్యయనం చేసేందుకు రావటం జరిగిందన్నారు. స్థానిక రైతుల నుంచి వివరాలు సేకరించారు. ప్రాజెక్ట్ ఏర్పాటుకు ముందు, తరువాత ఎలాంటి ప్రయోజనాలు కలుగుతున్నాయని అడిగి తెలుసుకున్నారు. ఇలాంటి ప్రాజెక్టులు మరికొన్ని మంజూరు చేయాలని డీఆర్డీవో వసంత కోరారు. ఇందుకు ఆయన సానుకూలంగా స్పందించారు. అలాగే జిల్లాలోని ప్రభుత్వ కార్యాలయాల్లో రూఫ్‌టాప్ రీచార్జ్ పిట్స్‌లకు ప్రణాళికలు తయారు చేసి పంపితే తక్షణం నిధులు మంజూరు చేస్తామని శుబోత్ యాదవ్ తెలిపారు. కార్యక్రమంలో కేంద్ర భూగర్భ జలబోర్డు దక్షిణ ప్రాంత రీజినల్ డైరెక్టర్ కృష్ణమూర్తి, ఎంపీడీవో మల్లికార్జున్ క్లస్టర్ టీఏ శ్రీనివాస్‌రెడ్డి, ఏపీవో కృష్ణ, పంచాయతీ కార్యదర్శి రాజశేఖర్, గ్రామస్థులు పాల్గొన్నారు.

హనుమకొండ చౌరస్తాలో రామ్‌రాజ్ షోరూం ప్రారంభం

హనుమకొండ, అక్టోబరు 23 (ఆంధ్రజ్యోతి): వస్త్రరంగంలో ప్రసిద్ధి చెందిన రామ్‌రాజ్ కాటన్ షోరూమ్ హనుమకొండ చౌరాస్తాలో ఏర్పాటైంది. దీనిని బుధవారం పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి లాంఛనంగా ప్రారంభించగా, నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి జ్యోతిప్రజ్వలన గావించారు. 'కుడా' చైర్మన్ ఇ.వెంకట్‌రామ్‌రెడ్డి తొలి కొనుగోలును ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ.. దేశం గర్వించేలా అందం, ఆనందం, సంప్రదాయాల మేళవింపుతో, వినియోగదారులను ఆకట్టుకునే తరహాలో వస్త్రాలను విక్రయాలకు సిద్ధంగా ఉంచినట్లు వివరించారు.



షోరూమ్ ప్రారంభోత్సవంలో నేతలు, నిర్వాహకులు

నేడు ఏటూరునాగారంలో కొమురం భీం విగ్రహావిష్కరణ

ఏటూరునాగారం, అక్టోబరు 23 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని వైజంక్షన్‌లో ఏర్పాటు చేసిన కొమురం భీం విగ్రహావిష్కరణ కార్యక్రమం గురువారం జరగనుంది. ఈ మేరకు ఆదివాసీ పోరాట సమితి (తుడుందెబ్బ) రాష్ట్ర అధ్యక్షుడు వట్టం ఉపేందర్ తెలిపారు. మండల కేంద్రంలో బుధవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కుమరంభీం విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమానికి మంత్రి సీతక్క ముఖ్యఅతిథిగా హాజరవుతారని చెప్పారు. ఆమెతోపాటు ఛత్తీస్‌గఢ్ రాష్ట్ర బీజాపూర్ ఎమ్మెల్యే విక్రం మాండవి, ఏపీ రాష్ట్రం అరుకు ఎమ్మెల్యే రేగం మత్స్యలింగం పాల్గొంటారని వివ రించారు. ఆది టవాసీలు, ప్రజాసంఘాల నాయకులు, కార్యకర్తలు, ఆదివాసీ పోరాట యోధులు, అన్ని వర్గాల ప్రజలు అధిక సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

తెలంగాణ ఉద్యమ కళాకారుల ఫోరం జిల్లా కన్వీనర్‌గా స్వరూప



కాటారం, అక్టోబరు 23 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ ఉద్యమకారుల ఫోరం కళాకారుల విభాగం జిల్లా కన్వీనర్‌గా మండలంలోని శంకరంపల్లి గ్రామానికి చెందిన గడ్డం స్వరూప నియమితులయ్యారు. ఈ మేరకు ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు చీమ శ్రీనివాసరావు, కళాకారుల విభాగం రాష్ట్ర కన్వీనర్ యెల్ల పోశెట్టి బుధవారం నియామ కపత్రం జారీ చేశారు. స్వరూప మాట్లాడతూ తెలంగాణ ఉద్యమకాలంలో నిర్వహించిన కార్యక్రమాలను గుర్తించి కన్వీనర్‌గా నియమించిన ఫోరం రాష్ట్ర, జిల్లా నేతలు చీమ శ్రీనివాస రావు, పటోళ్ల సురేందర్‌రెడ్డి, యెల్ల పోశెట్టి, గడ్డం సుధాకర్, వైద్యుల రజితారెడ్డి, ఉప్పలయ్యకు కృతజ్ఞతలు తెలిపారు. కాంగ్రెస్ ప్రజాప్ర భుత్వం ఏర్పడటానికి కృషి చేసిన ఉద్యమకారులను ఉపాధి, ఉద్యోగవకాశాలు కల్పించి ఆదుకోవాలని సీఎం రేవంత్‌రెడ్డి, మేనిఫెస్టో కమిటీ చైర్మన్, రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబును కోరుతున్నట్లు తెలిపారు.

కాంటిజెంట్ వర్కర్స్ రాష్ట్ర అధ్యక్షుడిగా హరిప్రసాద్



స్టేషన్‌ఘన్‌పూర్, అక్టోబరు 23(ఆంధ్రజ్యోతి): రాష్ట్ర కాంటిజెంట్ వర్కర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడిగా స్టేషన్‌ఘన్‌పూర్ పీహెచ్‌సీ కాంటిజెంట్ వర్కర్ కొలనుపాక హరిప్రసాద్ ఎంపికయ్యారు. హెచ్-1 యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు సాయిరెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ రాజశేఖర్‌లు బుధవారం హరిప్రసాద్‌కు నియామకపత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనపై నమ్మకంతో రాష్ట్ర అధ్యక్షుడిగా నియమించిన కార్మికులందరికీ కృతజ్ఞతలు తెలిపారు.

రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలకు కొడిశాల విద్యార్థి



విద్యార్థి సంజయ్

తాడ్వాయి, అక్టోబరు 23 (ఆంధ్రజ్యోతి): మండలంలోని కొడిశాల ప్రభుత్వ గిరిజన సంక్షేమ ఆశ్రమ ఉన్నత పాఠశాలలో పదోతరగతి చదువు తున్న సిద్ధబోయిన సంజయ్ ఇటీవల వరంగల్ జిల్లాస్థాయి అండర్-17 వాలీబాల్ పోటీల్లో ప్రతిభ కనబర్చాడు. రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యాడు. ఈ మేరకు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు తోలెం దేవదాస్ తెలిపారు. ఈసందర్భంగా బుధవారం పాఠశాల ఆవరణలో జరిగిన కార్యక్రమంలో హెచ్‌ఎంతోపాటు ఉపాధ్యాయులు విద్యార్థి సంజయ్‌ను శాలువాతో సన్మానించి అభినందించారు. ఈనెల 27నుంచి పెద్దపల్లి జిల్లా గోదావరిఖనిలో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో సంజయ్ పాల్గొంటాడని అన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు చందా కోటేశ్వర్‌రావు, జగపతిరావు, అజ్మీరా రవీందర్, దేవ్‌లా, ఎస్ చొక్కారావు, మొగుళ్లపల్లి లక్ష్మయ్య, చేల కృష్ణ, ఆర్ వెంకటేశ్వర్లు, అలెం అశోక్, కె. శేషగిరి, ఎస్ సాంబయ్య, జి. భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

మానవజన్మను సార్థకం చేసుకోవాలి

బాల బ్రహ్మానంద సరస్వతి స్వామిజీ



బచ్చన్నపేటలో ప్రవచనాలు చెబుతున్న బాలబ్రహ్మానంద సరస్వతి స్వామిజీ

బచ్చన్నపేట, అక్టోబరు 23 (ఆంధ్రజ్యోతి): సృష్టిలో మానవజన్మ అత్యుత్తమమైందని, సార్థకం చేసుకోవాలని నైమిశారణ్య పీఠాధిపతులు బాలబ్రహ్మానంద సరస్వతి స్వామిజీ అన్నారు. శత దేవాలయ ప్రవచన యాత్రలో భాగంగా బుధవారం కొడవటూరు సిద్ధేశ్వరాలయానికి ఆయన చేరుకున్నారు. ఆలయంలో శివలీలామృతంపై ప్రవచనం చేశారు. కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో భక్తులు హాజరయ్యారు. ఆలయ ఈవో చిందం వంశీ, ప్రధానార్చకుడు ఓంనమఃశివాయ, మహాశివుడు, శ్రీనివాస్, లక్ష్మీకాంతరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బుగులు వెంకన్న ఆలయ సందర్శన

చిలుపూర్ (ఆంధ్రజ్యోతి) : ఆధ్యాత్మికత వైపు దృష్టి సారించి క్రమశిక్షణతో జీవించాలని బాల బ్రహ్మానంద సరస్వతి అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని చిలుపూర్ గుట్ట బుగులు వెంకన్న ఆలయాన్ని ఆయన సందర్శించి స్వామివారిని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు ప్రవచనాలు బోధించారు. ఈ కార్యక్రమంలో అర్చకులు రంగాచార్యులు, కృష్ణమాచార్యులు, ఇన్‌చార్జి ఈవో మోహన్‌బాబు, జూనియర్ అసిస్టెంట్ కుర్రెంల మోహన్, రికార్డ్ అసిస్టెంట్ వీరన్న, విశాల్, గాదె రాజశేఖర్, మహేశ్ తదితరులు పాల్గొన్నారు.

డీడబ్ల్యూవో ఆఫీస్ వద్ద అంగన్‌వాడీల ధర్నా

క్రచ్ సెంటర్ల ప్రారంభాన్ని నిలిపివేయాలని డిమాండ్

ములుగు కలెక్టరేట్, అక్టోబరు 23 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో పైలట్ ప్రాజెక్టుగా అంగన్‌వాడీ సెంటర్లలో కొత్తగా ప్రారంభించనున్న క్రచ్ సెంటర్ల ఏర్పాటును నిలిపివేయాలని డిమాండ్ చేస్తూ అంగన్‌వాడీలు చేపట్టిన నిరాహారదీక్షల్లో భాగంగా నాలుగోరోజు ములుగులోని డీడబ్ల్యూవో కార్యాలయ వద్ద ధర్నా చేశారు. ఉద్యోగులు కార్యాలయంలోకి వెళ్లకుండా అడ్డుకున్నారు. ఈసందర్భంగా అంగన్‌వాడీ యూనియన్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కె.సరోజన, కె.సమ్మక్క మాట్లాడుతూ ప్రభుత్వం అంగన్‌వాడీ సెంటర్లలో క్రష్ సెంటర్లు ఏర్పాటు చేయడానికి చేస్తున్న ప్రయత్నాలను విరమించుకోవాలని డిమాండ్ చేశారు. ఇప్పటికే అంగన్‌వాడీ సెంటర్ల ద్వారా మూడేళ్లలోపు పిల్లలకు టీహెచ్‌ఆర్ ఇస్తున్నారని, మళ్లీ కొత్తగా క్రచ్ ద్వారా బాలల సంరక్షణ పేరుతో కొత్త సెంటర్లను ప్రారంభించడంలో అంతర్యమేమిటని ప్రశ్నించారు. క్రచ్ సెంటర్లను ఎన్‌జీవోలకు ఇచ్చే ప్రయత్నం చేస్తే సహించేదిలేదని హెచ్చరించారు. ఈవిషయంపై ప్రభుత్వం విధివిధానాలను ప్రకటించి జీవో విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శి తుమ్మల వెంకటరెడ్డి, సీఐటీయూ జిల్లా కార్యదర్శి రత్నం రాజేందర్, అంగన్‌వాడీ యూనియన్ నాయకులు జమునారాణి, రమాదేవి, ధనలక్ష్మి, సూరమ్మ, సరిత, నర్సమ్మ, రేణుక, పుష్ప, ఇందిర, రాంబాయి, దీప తదితరులు పాల్గొన్నారు.



డీడబ్ల్యూవో కార్యాలయం ఎదుట బైఠాయించిన అంగన్‌వాడీలు

APGVB ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంక్
హెడ్ ఆఫీస్: వరంగల్ ప్రాంతీయ కార్యాలయం: వరంగల్

బంగారు ఆభరణముల వేలం ప్రకటన

ఈ క్రింద చూపబడిన ఖాతాదారులు మా శాఖలలో తమ బంగారు ఆభరణముల హామీపై పొందిన అప్పులు తిరిగి చెల్లించమని అనేక డిమాండ్ నోటీసులు ఇచ్చినను అప్పులు చెల్లించని కారణంగా బ్యాంకు నిబంధనల ప్రకారం **తేది: 30.10.2024 మ॥ 3 గం॥ల నుండి 4 గం॥ల వరకు** ఆయా శాఖలలో బహిరంగ వేలం వేయబడును.

బంగారు ఆభరణముల వేలం మరియు వివరములు

శాఖ పేరు	ఖాతా నెంబరు	ఋణగ్రహీత పేరు
మహబూబాబాద్ II	73209396957	సావిత్రి పొన్నం భర్త చంద్రమోహన్, 1-2-11 6, హనుమంతునిగడ్డ, మహబూబాబాద్
గార్ల	73208270935	బదావత్ వెంకటేష్, 14-26, కష్ట తండ, సీతంపేట గార్ల, మహబూబాబాద్
గార్ల	73208191622	బానోత్ అరుణ్, 15-7/2, ఇందిరా నగర్, తండముల్కనూర్ గార్ల
మహబూబాబాద్ II	73208496704	బుధరపు సాయికుమార్, 1-5-75, బుక్కా బజార్, మహబూబాబాద్
మహబూబాబాద్ II	73208503326	బుధరపు సాయికుమార్, 1-5-75, బుక్కా బజార్, మహబూబాబాద్
మహబూబాబాద్ II	73208515311	బుధరపు సాయికుమార్, 1-5-75, బుక్కా బజార్, మహబూబాబాద్
మహబూబాబాద్ II	73208516290	బుధరపు సాయికుమార్, 1-5-75, బుక్కా బజార్, మహబూబాబాద్
మహబూబాబాద్ II	73208517613	బుధరపు సాయికుమార్, 1-5-75, బుక్కా బజార్, మహబూబాబాద్
మహబూబాబాద్ II	73208198855	పసెట్ల పద్మ, 1-6-159/49, గిరిప్రసాద్ నగర్ కాలనీ, మహబూబాబాద్
మహబూబాబాద్ II	73209489672	MD సైదాబీ, 1-6-59 58 1, గిరిప్రసాద్ నగర్, మహబూబాబాద్
మహబూబాబాద్ II	73208644325	బుద్దారపు ఉపేందర్, 1-7-33, గుమ్ముడూరు, మహబూబాబాద్
మహబూబాబాద్ II	73208521062	బుదరపు కామేశ్వరి, 1-7-34 1 A, గుమ్ముడూరు, మహబూబాబాద్
మహబూబాబాద్ II	73208523172	బుదరపు కామేశ్వరి, 1-7-34 1 A, గుమ్ముడూరు, మహబూబాబాద్
మహబూబాబాద్ II	73208525748	బుదరపు కామేశ్వరి, 1-7-34 1 A, గుమ్ముడూరు, మహబూబాబాద్
వెంకటాపూర్	73208421240	మండల శశిరేఖ, 2-2, నల్లగుంట, వెంకటాపూర్
మహబూబాబాద్ II	73208878874	మహ్మద్ యాకూబ్ పాషా, 2-2-23/104, హనుమంతుని గడ్డ, NSPT రోడ్, మహబూబాబాద్
మహబూబాబాద్ II	73208880577	మహ్మద్ యాకూబ్ పాషా, 2-2-23/104, హనుమంతుని గడ్డ, NSPT రోడ్, మహబూబాబాద్
మహబూబాబాద్ II	73208884447	మహ్మద్ యాకూబ్ పాషా, 2-2-23/104, హనుమంతుని గడ్డ, NSPT రోడ్, మహబూబాబాద్
మహబూబాబాద్ II	73208885338	మహ్మద్ యాకూబ్ పాషా, 2-2-23/104, హనుమంతుని గడ్డ, NSPT రోడ్, మహబూబాబాద్
గార్ల	73208305201	కొన్న భూక్య, 2-42, వెంకటాపురం తండా
వెంకటాపూర్	73208052134	జటోత్ విజేందర్, 3-12, అడవిరంగాపూర్, మల్లాయిపల్లి వెంకటాపూర్, తిమ్మాపూర్
వెంకటాపురం	73208738199	షేక్ షఫీయుద్దీన్, 3-46, వెంకటపురం గ్రా॥, హై స్కూల్ రోడ్, వెంకటపురం మండలం, ములుగు జిల్లా
వెంకటాపూర్	73208861065	కదియాల రాజమోహన్, 3-60, పాలంపేట, వెంకటాపూర్
వెంకటాపూర్	73208327134	భూక్య రాజేందర్, 3-9 1, మల్లయ్యపల్లి, వెంకటాపూర్
మహబూబాబాద్ II	73209392045	పెనరి సురేష్, 4-61, నాయక్‌పల్లె
మహబూబాబాద్ II	73209531239	దోనిపెల్లి శ్రీను, 4-7 4, రెడ్యాల్, మహబూబాబాద్
కొరివి	73224055782	బానోత్ కవిత, 4-75, మోదుగులగూడెం, కురవి
కొరివి	73207633256	బానోత్ కవిత, 4-75, మోదుగులగూడెం, కురవి
కొరివి	73217314567	బానోత్ కవిత, 4-75, మోదుగులగూడెం, కురవి
మహబూబాబాద్ II	73208142176	బానోతు బాలు, 4-84/1, వేమ్నూర్, చంద్రు తండా, మహబూబాబాద్
మహబూబాబాద్ II	73209564855	గుగులోతు కాంతి, 50, చందూలాల్ తండా, లక్ష్మీపూర్, మహబూబాబాద్
వెంకటాపురం	73209190355	దుర్గం నీలమ్మ, 5-35 అలుబాక వెంకటపురం, జయశంకర్
వెంకటాపురం	73208800067	బాజారి సత్యనారాయణ, 5-38 తానిపర్తి, మండలం వెంకటాపురం, ములుగు
వెంకటాపురం	73209526626	బసరికరి వెంకటరమణ, 5-44, కొండాపురం, వెంకటపురం
వెంకటాపురం	73209176034	నానమ్మద్రి విజయ్ కుమార్, 6-368, అలుబాక వెంకటాపురం
కొరివి	73209747512	జరుపుల లక్ష్మి, 6-71/5, లింగ్యా తాండ, కురవి
వెంకటాపూర్	73209401584	బైగాల రమ, 7-182/1, వెంకటాపూర్ ములుగు
వెంకటాపూర్	73208461250	మెట్టు ప్రమీల, 7-215, వెంకటాపూర్
గార్ల	73208089958	భూక్య లక్ష్మణ్, 8-130/1, శ్రీపురం గార్ల, మహబూబాబాద్
వెంకటాపూర్	73208930030	అల్లెపు చిన్న లక్ష్మి అల్లెపు, 8-131 1, వెంకటాపూర్
గార్ల	73208026250	జనిగ పద్మ భర్త సర్వయ్య, 8-9 బి, రాంపురం, గార్ల
మహబూబాబాద్ II	73208205376	గుగులోత్ లక్ష్మి, బడి తండా, కురవి, ఉప్పరగూడెం
వెంకటాపురం	73209560453	పొనగంటి సరేష్, బొస్తగూడెం, వెంకటపురం
గార్ల	73208156337	శంకర్ భరాపత్, గార్ల-507002
గార్ల	73208256150	మాధారపు శశికళ, గోపాలపురం, 2-160, గార్ల
మహబూబాబాద్ II	73209198945	దానసరి కృష్ణ, ఇం.నెం.1-43, బొడ్డుగొండ
వెంకటాపూర్	73208941917	దాగంటి వసంత, ఇం.నెం.9-96, ఎల్లారెడ్డి పల్లి, వెంకటపూర్
గార్ల	73208039973	సువర్ణపాక శిరీష, ఇం.నెం.1-03, కర్రె
గార్ల	73208203979	మాలోత్ దివ్య భారతి, ఇంటి నంబర్ 13-25 గార్ల మండలం
వెంకటాపూర్	73208886422	మూల రమ, పాలంపేట
ఆకులవారి ఘన్‌పూర్	73208313813	శ్రీరామ్ సమ్మక్క, రామాలయం వీధి, రామన్నగూడెం, ఏటూరునగరం, ములుగు
వెంకటాపురం	73209636628	అమీర్ పాషా షేక్, రంగరాజుపురం, వెంకటపురం
వెంకటాపురం	73209177209	బనారి చియన్నా రామన్న సో పుల్, తనిపర్తి, అలుబాక, వెంకటాపురం, జయశంకర్
వెంకటాపురం	73209295439	హరినాథ్ గగ్గిరి, వెంకటాపురం, ములుగు
వెంకటాపురం	73209116042	పానెం లక్ష్మీకాంత, వెంకటాపురం
బాలపాల్	73208090102	చిప్పా మురళి, డి.నం.2-88, చిల్పూరు, డోర్నకల్
చల్లగారిగె	73216388519	కొప్పుల రవీందర్, ఇం.నెం.3-106/1, నైనపాక, చిట్యాల్, భూపాలపల్లి
దంతాలపల్లి	73208084235	బదావత్ లక్ష్మ, సి 22 1, పూసల తాండ, రామన్నగూడెం, నర్సింహులపేట
దంతాలపల్లి	73208085579	వాసం పున్నయ్య, సి-40, నర్సింహులపేట, పంతడుపుల
దంతాలపల్లి	73208501089	కొమ్ము ఫణిలత, సి-76, పెద్దనగరం, నర్సింహులపేట
దంతాలపల్లి	73208885474	కొమ్ము ఎల్లయ్య, 4-22, పెద్దనగరం, నర్సింహులపేట
దంతాలపల్లి	73209610010	జటోతు బీమ, సి-24, లక్ష్మ తాండ, జయపురం, నర్సింహులపేట
పడికొండ భాకేపేట	73208993159	కలకోటి అనిల్ కుమార్, కరుణాపురం, 17-14, పెద్దపెండ్యాల
మల్లంపల్లి	73208311124	పోతరాజు పోచమ్మ చంద్రయ్య, ఇం.నం.5-167, మంచిర్యాలపల్లి, మల్లంపల్లి, ములుగు
మల్లంపల్లి	73208739545	కూసం రాధిక, 5-56, కటాక్షపూర్, ఆత్మకూర్
మల్లంపల్లి	73209054753	భూక్య సురేఖ, 4-59, సోమలతండ, రామచంద్రపురం, ములుగు
మల్లంపల్లి	73207401020	బానోత్ లలిత, ఇం.నం.4-76, చంద్రు తండ రామచంద్రపూర్ గ్రామం, ములుగుభూపాలపల్లి
మండపల్లి	73208343554	నాథిని నరేష్, గిర్నిబావి 5-153, దుగ్గొండి
మండపల్లి	73208220076	కస రేణుక, గ్రా॥ చపలబండం, దుగ్గొండి
మండపల్లి	73229552586	తుత్తూరు నర్సయ్య, 3-12, GG R పల్లి గురిజాల, నర్సంపేట
మండపల్లి	73224812257	హంస బిక్షపతి, 4-70/5, నాచినపల్లి
మరిపెడ	73208948662	భూక్య జ్యోతి భర్త సుధాకర్, H.No. C-94 సోమల తాండా, ఎల్లంపేట మరిపెడ
మరిపెడ	73209134538	సేనావత్ సరోజా, జాలు తాండ, తనంచెర్ల, జాలు తాండ, తనంచెర్ల
సంగెం	73208866370	చొల్లేటి ఉమశ్రీ, 1-142, సంగెం
సంగెం	73226808974	యార శ్రీకాంత్, ఇం.నెం.1-82, కుంటపల్లి, సంగెం
టేకుమట్ల	73208693724	రాథ సుకల, 3 36, అంకుశాపూర్, టేకుమట్ల
టేకుమట్ల	73208953218	మొగిలి లక్ష్మి భర్త చేరాలు, 2-52, రాఘవపూర్, చిట్యాల్, వరంగల్
టేకుమట్ల	73209325374	ఉమతలపెల్లి రాజయ్య, A/S రాజ్, వెలిశాల చిట్యాల్
టేకుమట్ల	73209403615	పోతు రాజయ్య, 1-11, గర్మిళ్లపల్లి, టేకుమట్ల JS BHPL

షరతులు: 1) ఖాతాదారుల్లో ఎవరైనా బ్యాంకు వారి నోటీసులు ఏ కారణము చేతనైనా అందని యెడల నోటీసు తిరిగివచ్చిన యెడల వారికి కూడా ఈ ప్రకటన పూర్వకంగా తెలియజేయడమైనదిగా భావించవలెను. 2) ఖాతాదారులు ఎవరైనా మరణించియుండిన యెడల వారి వారసులకు ఈ ప్రకటన పూర్వకంగా తెలియజేయడమైనదిగా భావించవలెను. 3) తాకట్టుదారు ఇదే చివరి నోటీసుగా భావించి బకాయిలు చెల్లించగలరు, తదుపరి ఆక్షేపణలు అంగీకరించబడవు. 4) వేలం నందు పాల్గొనదలచినవారు PAN కాపీతో EMD క్రింద రూ.10,000/-లు తేది: 30.10.2024 ఉ॥ 10 గం॥ల నుండి 11:30 ని॥లలోపు పైన తెలిపిన ఆయా శాఖలలో చెల్లించి వేలంలో పాల్గొనగలరు. 5) హెచ్చు పాటదారులు మొత్తం పాట సొమ్మును అదే రోజు చెల్లించి వస్తువులను పొందవలెను. 6) ఎటువంటి కారణం లేకుండా వేలం రద్దు చేయుటకు లేదా వాయిదా వేయుటకు బ్యాంకు వారికి అధికారము కలదు. 7) వివరములకు శాఖాధిపతిని బ్యాంకు పని వేళలలో సంప్రదించగలరు.

తేది: 23.10.2024 సం/- రీజనల్ మేనేజర్


మోదీ నుంచి బహుమతి అందుకుంటున్న లక్ష్మీప్రియ


రాష్ట్రపతి ద్రౌపది ముర్ము నుంచి ప్రధాన మంత్రి రాష్ట్రీయ బాల్ పురస్కార్ అందుకుంటున్న లక్ష్మీప్రియ

ప్రధాని మెచ్చిన చైతన్య

ఓరుగల్లు కళాకారిణికి ముద్దుపేరు పెట్టిన మోదీ

- కూచిపూడి నృత్యంతో ప్రశంసలందుకున్న లక్ష్మీప్రియ
- ఈ ఏడాది ప్రధానమంత్రి రాష్ట్రీయ బాల్‌పురస్కార్‌కు ఎంపిక
- ఇటీవల రాష్ట్రపతి చేతుల మీదుగా స్వీకరణ

కీర్తి పతాక

అది ఢిల్లీలోని ప్రధాన మంత్రి నివాసం. అక్కడి ఓ పేషీలోని గోడకు ఉండే ఒక ఫొటో అందరినీ ఆకట్టుకుంటూ ఉంటుంది. అది ప్రధాని నరేంద్ర మోదీ ఓ చిన్నారితో కలిసి దిగిన ఫొటో. అంతేకాదు తనతో ఫొటోదిగిన ఆ చిన్నారికి ప్రధాని మోదీ చైతన్య అని ఓ ముద్దు పేరు కూడా పెట్టారు. అంతలా మోదీ మెప్పు పొందిన ఆ చిన్నారి ఎవరో కాదు. మన ఓరుగల్లు కీర్తిపతాక పెండ్యాల లక్ష్మీప్రియ. కూచిపూడి నృత్యంలో అసాధారణ ప్రతిభ కనబరిచినందుకు గాను లక్ష్మీప్రియకు ఈ అరుదైన గౌరవం దక్కింది. ఒకటి కాదు... రెండు సార్లు ప్రధానిని కలిసి... ఆయనతో పదిహేను నిముషాలకు పైగా గడిపే మహదావకాశం పొందింది. మూడేళ్ల ప్రాయం నుంచే నాట్యం నేర్చుకోవడం ప్రారంభించి అంచెలంచెలుగా ఎదిగి చిన్నతనంలోనే రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతుల మీదుగా ప్రతిష్ఠాత్మకమైన ప్రధాన మంత్రి రాష్ట్రీయ బాల్ పురస్కార్ అవార్డును అందుకుని తెలంగాణ కీర్తిపతాకాన్ని ఢిల్లీ వీధుల్లో ఎగురవేసింది. మధ్య తరగతి కుటుంబంలో పుట్టి తల్లిదండ్రుల ప్రోత్సాహం, గురువు ఆశీస్సులతో నాట్యంలో రాణిస్తున్న లక్ష్మీప్రియ అందరికీ స్ఫూర్తిదాయకం.

హనుమకొండ, అక్టోబరు 23 (ఆంధ్రజ్యోతి) : 'నాట్యం నాకు ప్రాణం. కూచిపూడితో పాటు వివిధ నృత్యరీతులను తెలుసుకునేందుకు చారిత్రక నేపథ్యాన్ని తరచిచూడాలి. ఇందులో భాగంగానే వేదాలను కూడా అధ్యయనం చేస్తున్నా. సనాతన ధర్మాన్ని కాపాడడంలో నృత్యం కూడా ఒక సాధనంగా ఉపయోగపడుతుంది. ఇక డిప్యూటీ కలెక్టర్‌గా రిటైర్ అయిన మా తాత పెండ్యాల కిషన్ అడుగుజాడల్లో నడిచి కలెక్టర్ అయి ప్రజలకు సేవ చేయాలన్నదే నా ఆశయం' అని అంటోంది కూచిపూడి నృత్యకారిణి పెండ్యాల లక్ష్మీప్రియ. హనుమకొండ అడ్వకేట్స్ కాలనీకి చెందిన రాకేశ్ కుమార్, సాయిలత దంపతుల కూతురైన లక్ష్మీప్రియ ప్రస్తుతం ఇంటర్ ఫస్టియర్ చదువుతోంది. నృత్య నేపథ్యం లేని కుటుంబమే అయినా మూడేళ్ల వయసున్నప్పుడే శాస్త్రీయ నృత్యంపై కూతురికి ఉన్న మక్కువను గుర్తించిన తల్లిదండ్రులు నాట్య గురువు బొంపెల్లి సుధీర్‌రావు వద్ద చేర్చారు. అనతి కాలంలోనే కూచిపూడిలో ఎంతో నైపుణ్యం సాధించి హైదరాబాద్‌తో పాటు ఏపీ, తమిళనాడు, కర్నాటక, మధ్యప్రదేశ్, భోపాల్, ఛత్తీస్‌గఢ్, ఢిల్లీ తదితర రాష్ట్రాల్లో సుమారు 200లకుపైగా ప్రదర్శనిచ్చింది. కేంద్ర ప్రభుత్వం నుంచి సీసీఆర్‌టీ ఉపకార వేతనాన్ని కూడా అందుకుంటోంది.

విపత్కర సమయంలోనూ ఆగని సాధన

అనుకున్నది సాధించే పట్టుదల కలిగిన లక్ష్మీప్రియ శివానంద నృత్యమాల నిర్వాహకుడు, నాట్య గురువు బొంపెల్లి సుధీర్‌రావు వద్ద నిరంతరం శిక్షణ తీసుకుంటోంది. కరోనా విప్కర సమయంలోనూ తన సాధనను ఆపలేదు. ఆ సమయంలో పాఠశాలలు బంద్ కావడంతో తన దృష్టినంతా నృత్యం మీదే కేంద్రీకరించింది. అలా కరోనా కాలంలో పడిన కష్టమే ఉత్తమ కళాకారిణిగా ఎదగడానికి దోహదం చేసిందని, నాట్యంతో పాటు చదువులోనూ రాణిస్తోందని గురువు సుధీర్‌రావు ప్రశంసిస్తున్నారు.

ఎన్నో ప్రదర్శనలు.. మెగాస్టార్ ప్రశంసలు..

లక్ష్మీప్రియ కాజీపేటలోని మోన్‌ఫోర్డు సీబీఎస్‌సీ క్యాథలిక్ స్కూల్లో పదో తరగతి చదువుతున్నప్పుడు ఆ విద్యా సంస్థ యాజమాన్యం నిర్వహించిన అంతర్ పాఠశాలల పోటీలు మాలిక్యూల్ ఫెస్ట్‌లో ప్రదర్శన ఇచ్చి ప్రథమ బహుమతి గెలుచుకుంది. ఈ చిన్నారి ప్రతిభను గుర్తించిన పాఠశాల యాజమాన్యం ఆమెకు ఆరో తరగతి నుంచి పదో తరగతి వరకు ఉచితంగా విద్యనందించింది. వివిఐటీ బాలోత్సవ్‌లోనూ తన ప్రతిభను చాటిన లక్ష్మీప్రియ కాశీలో ఐసీఎండీఏ ఆధ్వర్యంలో గురువు సుధీర్ రావుతో కలిసి శివుని సన్నిధిలో శివతాండవ స్తోత్రానికి కొరియోగ్రఫీ చేసింది. పదివేల మంది ఈ నృత్యంలో పాలు పంచుకున్నారు. వీరి కొరియోగ్రఫీకి ప్రపంచ వ్యాప్తంగా ప్రశంసలు వచ్చాయి. చెన్నయ్‌లో జరిగిన నృత్యపోటీల్లో ఆర్ట్ బుక్ ఆఫ్ రికార్డు, కూచిపూడి, మోహినీ ఆట్టం పోటీల్లో స్పెషల్ బెస్ట్ ఫెర్మార్మెన్స్ అవార్డు దక్కింది. ఇటీవల మెగాస్టార్ చిరంజీవి జన్మదినం సందర్భంగా హైదరాబాద్ శిల్పకళావేదికలో ఆయన పేరిట నృత్యరూపకాన్ని ప్రదర్శించి ఆహూతులను ఆకట్టుకుంది. ఈ నృత్యరూపకాన్ని చూసి అబ్బురపడిన చిరంజీవి 'నృత్యం అద్భుతంగా ఉంది' అని ప్రశంసిస్తూ స్వయంగా లేఖ రాశారు.

ప్రధాని నివాసంలో..

2023 ఢిల్లీలోని కాల్‌కటోరా స్టేడియంలో ప్రధాని సమక్షంలో నిర్వహించిన నృత్య ప్రదర్శనలో పాల్గొని అద్భుత ప్రతిభను కనబరిచిన లక్ష్మీప్రియ మోదీ నుంచి ప్రశంసలు అందుకుంది. 2023లో గణతంత్ర దినోత్సవ పరేడ్‌లో విజిటర్ వీఐపీగా, 2024లో కర్తవ్యపాత్‌లో బాల్‌పురస్కార్ గ్రహీతలైన 19 మందిలో ఒకరుగా పాల్గొంది. పరేడ్‌లో ప్రత్యేక జీపులో తమను తోడ్కోని వెళ్లడం మరచిపోని జ్ఞాపకం అంటున్న లక్ష్మీప్రియ తనకు భామాకలాపం నృత్యరూపం అంటే ఎంతో ఇష్టమని చెబుతోంది. గతేడాది జాతీయ స్థాయి కళోత్సవ్ పురస్కారం అందుకున్న ఆమె దేశవ్యాప్తంగా అన్ని నృత్యరీతుల్లో జరిగిన ఈ పోటీలో రాష్ట్రం తరుపున కూచిపూడి విభాగంలో ఎంపికైంది. పరీక్షాపే చర్చా కార్యక్రమంలో భాగంగా ఢిల్లీలో ప్రధాని మోదీ లక్ష్మీప్రియ నాట్యాన్ని చూసి అభినందనలు కురిపించారు. కళోత్సవ్‌లో విజేతలైన పిల్లలతో మోదీ తన నివాసంలో కొద్ది సేపు గడిపారు ప్రధాని పేషీలో ఉన్న లక్ష్మీప్రియ ఫొటో ఆ సమయంలో దిగినదే.

దర్శక దిగ్గజం విశ్వనాథ్‌కు నివాళిగా

శాస్త్రీయ నృత్యంలో పలు ప్రయోగాలు చేసి ప్రేక్షకుల మన్ననలను పొందుతున్న లక్ష్మీప్రియ.. దివంగత సినీ దర్శక దిగ్గజం కె.విశ్వనాథ్‌కు నివాళిగా స్వర్ణకమలంలో 'అందెల రవమిది' పాటకు అదే పేరుతో సొంతంగా ఓరుగల్లులో కాకతీయులు నిర్మించిన ఆలయాల నేపథ్యంగా నృత్యరీతిని రూపొందించింది.


నాట్యగురువు బొంపెల్లి సుధీర్ రావుతో..

ప్రతిష్ఠాత్మక బాల్ పురస్కార్‌కు ఎంపిక

జాతీయ స్థాయిలో తొమ్మిది రంగాల్లో అసాధారణ ప్రతిభ కనబరిచిన ఐదు నుంచి పద్దెనిమిదేళ్ల పిల్లలకు పీఎం రాష్ట్రీయ బాల్ పురస్కార్‌ను అందజేస్తారు. ఈ పురస్కారానికి ఈ సారి దేశవ్యాప్తంగా 19 మందిని ఎంపిక చేయగా.. తెలంగాణ నుంచి లక్ష్మీప్రియ ఎంపికైంది. కళలు, సంస్కృతి రంగంలో ఆమెకు ఈ పురస్కారం దక్కగా ఇటీవల రాష్ట్రపతి ద్రౌపది ముర్ము నుంచి అందుకుంది. బాల్ పురస్కార్ పొందిన పిల్లలను ప్రధాని తన నివాసానికి ఆహ్వానించారు. అలా లక్ష్మీప్రియకు రెండోసారి మోదీని కలిసే అవకావం దక్కింది. ఆమెను చూసిన వెంటనే మోదీ గుర్తుపట్టి 'చైతన్య' అని సంబోధించడం. ఈ క్రమంలో లక్ష్మీప్రియ 'సార్ నా పేరు లక్ష్మీప్రియ అని గుర్తుచేయబోగా నువ్వు చైతన్యవే' అంటూ మోదీ ఆప్యాయంగా తట్టారు. ఇది తన జీవితంలో మరించిపోలేనిది అంటోంది లక్ష్మీప్రియ. ఇక ప్రధాని పేషీలో తన ఫొటో చూసి ఉద్వేగానికి గురయ్యానంటోంది. తల్లిదండ్రుల ప్రోత్సాహం, గురువు చేయూతతో రాణిస్తూ రాష్ట్రపతి నుంచి రాష్ట్రీయ బాల్‌పురస్కార్ అందుకోవడం తన జీవితంలో మధుర జ్ఞాపకం అంటోంది.

అదరహో 'ప్రేరణ'


గుబాళించిన ఓరుగల్లు ప్రతిభ



హనుమకొండ కల్చరల్, అక్టోబరు 23 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖ సహకారంతో వరంగల్‌లోని నటరాజ కళాకృష్ణ నృత్యజ్యోతి అకాడమీ ఆధ్వర్యంలో బుధవారం రాత్రి హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో నిర్వహించిన ప్రేరణ నృత్య రూపకం ఆహూతులను అలరింపజేసింది. అంతేకాకుండా ప్రత్యేకంగా ఆలోచింపచేసింది. రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖ సంచాలకులు మామిడి హరికృష్ణ జ్యోతి వెలిగించి ప్రేరణ నృత్య రూపకాన్ని ప్రారంభించారు. కిక్కిరిసిన రవీంద్ర భారతి ఆడిటోరియంలో ఆయన మాట్లాడుతూ.. ఒకవైపు ఆధ్యాత్మిక మరోవైపు సామాజిక స్పృహతో చక్కని ఇతివృత్తాన్ని అందిస్తూ ముఖ్యంగా నేటి మహిళాలోకానికి ఒక గొప్ప సందేశాత్మక నృత్యరూపకం ప్రేరణ అని ఆయన అన్నారు. పేరిణి నాట్యాచార్యులు నటరాజ రామకృష్ణ ప్రియశిష్యులు గజ్జెల రంజిత్ కుమార్ - నవ్యజ దంపతులు అపూర్వ కృషి చేసి ప్రేరణ నృత్య రూపకాన్ని అద్భుతంగా ప్రదర్శింప చేశారని కితాబిచ్చారు.

ప్రేరిణి నాట్య గురువు డాక్టర్ కళా కృష్ణ మాట్లాడుతూ.. నటరాజ రామకృష్ణ శిష్యబృందంలో తనతోపాటు పాలుపంచుకున్న రంజిత్ కుమార్ కృషికి నిదర్శనంగా ఈ ప్రదర్శన నిలుస్తుందని అన్నారు. మహిళలకు గొప్ప స్ఫూర్తినందించే సందేశంతో ప్రేరణ కొనసాగిందని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రేరణకు విస్తృత ప్రచారం కల్పించిన ఆవశ్యకత ఉందన్నారు. కార్యక్రమ నిర్వాహకులు గజ్జెల రంజిత్ కుమార్ స్వాగతం పలుకుతూ తమ ఈ కృషికి ఎందరో తమ గురువులు సీనియర్ కళాకారులు విశేషంగా కృషి చేశారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సంగీత నాటక అకాడమీ చైర్‌పర్సన్ అలేఖ్య కుంజాల, తెలుగు విశ్వవిద్యాలయ నృత్య విభాగాధిపతి డాక్టర్ వనజ ఉదయ్, కేయూ ప్రొఫెసర్ సురేష్‌లాల్, ప్రేరిణి నాట్య గురువులు కళా కృష్ణతో పాటు బండి కుమార్, దుంపేటి సునీల ప్రకాష్, రాయబారపు శ్రవణ్, గుమ్మడి శ్రావణి, వెంకటపైడారావు, తదితరులు అతిథులుగా పాల్గొన్నారు.ప్రేరణ నృత్యరూపకంలో వరంగల్‌కు చెందిన 70మంది కళాకారులు తమ అపూర్వ నటనా కౌశల్యాన్ని ప్రదర్శించి పరవశింప జేశారు.

సాక్ష్యం



ఖమ్మం మెట్ / హైదరాబాద్

చెక్కు చెదరని రాతి దిక్సూచి..

పూర్వకాలంలో ఒక ఊరి నుంచి మరో ఊరికి ప్రయాణం సాగించాలంటే రహదారుల వెంబడి పెద్ద పెద్ద రాతి బండలు ఏర్పాటు చేసి వాటిపై ఊర్ల పేర్లు చెక్కడంతో వాటి ఆధారంగా వెళ్లేవారు. ప్రస్తుతం నగరం ఎంత అభివృద్ధి చెందినా.. నాటి తీపి గుర్తులు ఇంకా దర్శనమిస్తున్నాయి. హనుమకొండ పోలీస్‌స్టేషన్ ఎదురుగా ఉన్న ప్రధాన రోడ్డు పక్కన నిజాం కాలంలో ఏర్పాటు చేసిన పురాతన రాతి సూచికపై 'ఖమ్మం మెట్, హైదరాబాద్' అనే అక్షరాలతో చెక్కిన రాతి దిక్సూచి నేటికీ చెక్కు చెదరకుండా దర్శనమిస్తోంది. కాగా, నేటి ఖమ్మం జిల్లా కేంద్రం పేరు నిజాం కాలంలో ఖమ్మంమెట్‌గా పిలుచుకునేవారని చరిత్ర చెబుతోంది. నగర నడిబొడ్డున ఉన్న రాతి దిక్సూచి చాలా మందికి తెలియకపోవచ్చని స్థానికులు చెబుతున్నారు.

- హనుమకొండ చౌరస్తా

వినూత్నం



డ్రాగన్‌కు సీసీ కాపలా

- తోటలో రక్షణకు రైతు వినూత్న ప్రయత్నం

ఎవరైనా ఇళ్లు, కార్యాలయాలు, దుకాణాల్లో చోరీలు జరగకుండా రక్షణ కోసం సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవడం తెలుసు. కానీ భూపాలపల్లి మండలం గొర్లవీడు గ్రామానికి చెందిన ఓ రైతు మాత్రం వినూత్నంగా ఆలోచించాడు. తాను కష్టపడి సాగుచేస్తున్న డ్రాగన్ ఫ్రూట్ తోటలో దొంగలు పడుతున్నారన్న అనుమానంతో తోట చుట్టూ సీసీ కెమెరాలను ఏర్పాటు చేశాడు. ప్రస్తుతం ఒక్కో కాయ రూ.100పలుకుతుండగా.. పది కాయలు చోరీకి గురైతే రూ.వెయ్యి కోల్పోయినట్లేనని భావించిన ఆయన సీసీ కెమెరాలను అమర్చడం గమనార్హం.

- 'ఆంధ్రజ్యోతి' స్టాఫ్ ఫొటోగ్రాఫర్, జయశంకర్ భూపాలపల్లి

ఆ పేరెలా వచ్చిందంటే..

చిరస్థాయిగా నిలిచిన డబ్బాలు



అది హనుమకొండ కేయూ నుంచి పెద్దమ్మగడ్డకు వెళ్లే ప్రధాన రహదారి. ఆ రహదారిలో ఉన్న ప్రాంతానికి డబ్బాల జంక్షన్‌గా పేరుంది. ప్రస్తుతం 5, 54 డివిజన్ల మధ్య ఉన్న ఈ డబ్బాల జంక్షన్ కాస్త హనుమాన్‌నగర్‌గా రూపాంతరం చెందింది. 1977లో పెగడపెల్లి జంక్షన్ ప్రాంతంలో కట్కూరి సత్తయ్య సెలూన్ షాపు, రాజయ్య లాండ్రి షాపు, సిరబోయిన కరుణాకర్ సైకిల్ రిపేరింగ్ షాపు, రాజేందర్, రాజకొంరయ్యల చాయ్ హోటళ్లు, బాబు, మల్లమ్మ చిల్లరకొట్లు, భూషణం రామప్పలు పాన్‌షాపులు నడిపేవారు. అయితే అప్పటికే ఈ ప్రాంతంలో పురాతన హనుమాన్ దేవాలయం ఉండడంతో కాలనీ పెద్దలు 1983లో హనుమాన్‌నగర్‌గా నామకరణం చేశారు. కానీ కాలక్రమేనా 1988 నాటికి ఆ ప్రాంతంలో 12 డబ్బాలు ఏర్పడటంతో డబ్బాల జంక్షన్‌గా పేరొచ్చింది. క్రమంగా భూములకు రేట్లు పెరగడంతో చాలామంది ప్లాట్లు కొనుగోలు చేయడంతో ఆ ప్రాంతం రూపురేఖలు మారాయి. 2000 సంవత్సరం నాటికి ఆ డబ్బాలు పోయి చిన్నపాటి షాపులు, షట్టర్లు రాగా ప్రస్తుతం కమర్షియల్ కాంప్లెక్సుల ఏర్పాటుతో కాస్ట్‌లీ ప్రాంతంగా గుర్తింపు వచ్చింది. గజం రూ.1.50లక్ష పలుకుతోంది. కానీ ఆప్రాంతానికి ఉన్న డబ్బాల జంక్షన్ పేరు మాత్రం ఎవరూ మరిచిపోలేదు.

- వరంగల్ కార్పొరేషన్

ఆదర్శం

అ'పూర్వ'ం.. వారి సేవాగుణం

- స్కూల్‌కు షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణం
- వచ్చే అద్దెలతో స్వచ్ఛంద కార్యక్రమాల నిర్వహణ
- ఆదర్శంగా నిలుస్తున్న శివునిపల్లి పూర్వ విద్యార్థులు



స్టేషన్‌ఘన్‌పూర్ టౌన్, అక్టోబరు 23 (ఆంధ్రజ్యోతి): విద్యాబుద్ధులు నేర్పిన బడికి ఏదో ఒకటి చేయాలని.. అది కూడా భావితరాలకు ఉపయోగపడేలా ఉండాలని భావించారు ఆ పూర్వ విద్యార్థులు. అనుకున్నదే తడవు గా చేయిచేయి కలిపి పాఠశాల కోసం ఓ షాపింగ్ కాంప్లెక్స్ నిర్మించారు. ఆ కాంప్లెక్స్‌ను కిరాయికి ఇచ్చి వచ్చిన అద్దె సొమ్ములతో స్వచ్ఛంద సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ ఆదర్శంగా నిలుస్తతన్నారు స్టేషన్ ఘన్ పూర్ జంట పట్టణంలోని శివునిపల్లి హైస్కూల్ పూర్వ విద్యార్థులు. శివునిపల్లి 1952లో హైస్కూల్ ఏర్పాటు జరగ్గా.. ఈ 60ఏళ్లలో ఎంతో మంది చదువుకున్నారు. అలాంటి పూర్వవిద్యార్థులు వందలాది మంది ఏకమయ్యారు. 2005లో సమావేశమై పూర్వ విద్యార్థుల కమిటీని ఏర్పాటు చేసుకుని.. తమవంతుగా కొంత సొమ్ము, మరికొంత సొమ్మును విరాళాల రూపంలో సేకరించారు. ఈ క్రమంలో అద్దెకు తీసుకునే వారితో ముందే ఒప్పందం చేసుకుని వారి నుంచి అడ్వాన్స్‌గా కొంత డబ్బును తీసుకుని.. ఆ మొత్తంతో పాఠశాల ముందున్న స్థలంలో 9గదులతో షాపింగ్ కాంప్లెక్స్‌ను నిర్మించి.. అద్దెకు ఇచ్చారు. ఆ గదులకు కిరాయి రూపంలో వస్తున్న ఆదాయాన్ని పాఠశాల అత్యవసరాలకు, మెరిట్ విద్యార్థులను ప్రోత్సహించడానికి వినియోగిస్తున్నారు. అయితే తొలి రెండేళ్ల పాటు అద్దెలు తీసుకున్న వారి నుంచి అడ్వాన్స్‌గా తీసుకున్న మొత్తానికి సరి పోగా.. ఆ తర్వాత నుంచి వచ్చిన కిరాయి సొమ్ములను బ్యాంకులో జమ చేసి, పాఠశాల మౌలిక వసతులకు, అభివృద్ధికి ఖర్చు చేస్తున్నారు. ప్రస్తుతం ఏడాదికి రూ.లక్ష వరకు అద్దె ఆదాయం వస్తోంది.

కమిటీ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు..

2005లో పాఠశాలలో ఉన్న తాగునీటి సమస్యను పరిష్కరించేందుకు తమ కమిటీ ఆధ్వర్యంలో హెచ్‌ఎం విజయ ద్వారా చర్యలు తీసుకున్నారు. ఆతర్వాత తలా కొంత సేకరించి మొత్తం రూ.5లక్షలు పోగుచేసి పాఠశాలకు వరండా నిర్మించారు. కంప్యూటర్ సీపీయూ, మానిటర్లు అందజేశారు. ఏటా జిల్లా, రాష్ట్ర స్థాయి క్రీడల్లో ప్రతిభ చూపిన విద్యార్థులకు నగదు ప్రోత్సాహకాలు అందజేస్తున్నారు. స్వాతంత్ర్య, గణతంత్ర దినోత్సవాల సందర్భంగా క్రీడా పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు ఇస్తున్నారు. రూ.20 వేల విలువైన నోట్ బుక్స్ అందించారు. పోటీ పరీక్షలకు సిద్ధం అవుతున్న విద్యార్థులకు రూ.5వేలు, పాఠశాలకు మైక్ సెట్, డెస్కులు, బెంచీలు అందించారు. వంట గది, తాగునీటి పైప్‌లైన్ నిర్మించారు. మినరల్ వాటర్ ప్లాంటు ఏర్పాటు చేశారు.

కమిటీతో కార్యరూపం..

చేయూత అపూర్వం

కమిటీ గౌరవ సలహాదారుడైన నాటి ఎమ్మెల్యే సమక్షంలో 2005లో పూర్వ విద్యార్థుల కమిటీ ఎన్నికైంది. అధ్యక్షుడిగా జొన్నల రాజేశ్వర్‌రావు, ఉపాధ్యక్షుడిగా వై.ప్రభాకర్, ప్రధాన కార్యదర్శిగా ఖాజా మోయినుద్దీన్, సంయుక్త కార్యదర్శిగా జి.వెంకటయ్య, కోశాధికారిగా నాగబండి వెంకట్రాంనర్సయ్య, కన్వీనర్‌గా హెచ్‌ఎం కె.విజయ, సభ్యులుగా గుర్రం యాదగిరి, కె.శ్రీనివాస్, గట్టు రాజయ్య, మంగు జయప్రకాష్, పార్సీ కమల్ ఎన్నికయ్యారు. అలాగే పూర్వ విద్యార్థులైన ఎన్‌ఆర్‌ఐ తోట రవీందర్ రూ.50వేలు, ఎన్‌ఆర్‌ఐ కుందురు శ్రీనివాసరెడ్డి రూ.20వేలు, చింతకుంట్ల శైలేందర్ రెడ్డి, గట్టు రమేశ్ రూ.20 వేలు, కొంతం శ్రీను రూ.20 వేలు, ఎమ్మెల్యే డాక్టర్ రాజయ్య రూ.10 వేలు, గోలి వాసుదేవరావు, మంగు జీవన్, చిలువేరు లక్ష్మణ్, సదానందం, ఎం.భీష్మాచారి రూ.10వేలు ఇలా ఇంకా ఎంతో మంది విద్యార్థులు తమ వంతు విరాళాలు అందించారు.



పూర్వ విద్యార్థులు నిర్మించిన షాపింగ్ కాంప్లెక్స్



టెన్త్ మెరిట్ విద్యార్థులకు ప్రోత్సాహక నగదు అందిస్తున్న కమిటీ నాయకులు

పాఠశాల అభివృద్ధి కృషి

- రాజేశ్వర్‌రావు, పూర్వ విద్యార్థుల కమిటీ అధ్యక్షుడు



గ్రామీణ ప్రాంత పేద విద్యార్థులు బాగా చదువుకోవాలన్నదే మా లక్ష్యం. అందుకే మా వంతు బాధ్యతగా మేం చదువుకున్న పాఠశాల అభివృద్ధికి కృషి చేస్తున్నాం. విద్య, చదువులో ప్రతిభ చూపే విద్యార్థులకు నగదు ప్రోత్సాహకాలు అందిస్తున్నాం. ముందుందు కూడా మా పూర్వవిద్యార్థుల కమిటీ ద్వారా పాఠశాల అభివృద్ధికి కృషి చేస్తూనే ఉంటాం.

కమిటీ కృషి ఆదర్శనీయం

- కె. రమేశ్, జీహెచ్‌ఎం, శివునిపల్లి హైస్కూల్



పాఠశాలలో మౌలిక వసతుల ఏర్పాటుకు పూర్వవిద్యార్థులు చేస్తున్న కృషి ఆదర్శనీయం. ఏ చిన్న సమస్య ఉన్నా వెంటనే తీర్చడానికి ముందుంటున్నారు. పేద విద్యార్థులకు, క్రీడాకారులకు ఆర్థిక సాయం అందిస్తున్నారు. పదవ తరగతి ఫలితాల్లో మెరిట్ సాధించిన విద్యార్థులను ప్రోత్సహించేలా బహుమతులు అందిస్తున్నారు.

బీజేపీని బలోపేతం చేయాలి

భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు నిశీధర్‌రెడ్డి


మాట్లాడుతున్న నిశీధర్‌రెడ్డి

రేగొండ, అక్టోబరు 23 (ఆంధ్రజ్యోతి): బీజేపీని మరింత బలోపేతం చేయడానికి కార్యకర్తలు కృషి చేయాలని ఆ పార్టీ భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు ఏడునూతుల నిశీధర్‌రెడ్డి అన్నారు. పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో చురుగ్గా పాల్గొలని కోరారు. క్రియాశీల సభ్యత్వం ఆధారంగానే పదవుల్లో అధినాయకత్వం ప్రాధాన్యం ఇస్తుందని అన్నారు. మండల కేంద్రంలో బీజేపీ మండల అధ్యక్షుడు తిరుపతిరెడ్డి ఆధ్వర్యంలో బుధవారం జరిగిన సభ్యత్వ నమోదు కార్యక్రమంలో నిశీధర్‌రెడ్డి మాట్లాడారు. రేగొండ మండలంలో అత్యధికంగా సభ్యత్వ నమోదు చేసి జిల్లాలో మొదటి స్థానంలో నిలపాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రముఖ్ జన్నే మొగిలి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాపన్న, జిల్లా ఉపాధ్యక్షుడు ప్రసాదరావు, బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు సయ్యద్ గాలిబ్, నాయకులు పెండ్యాల రాజు, బానోతు రాజేందర్, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

నియోజకవర్గ అభివృద్ధిపై మంత్రి చిన్నచూపు

ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు రాజేంద్రప్రసాద్

కాటారం, అక్టోబరు 23(ఆంధ్రజ్యోతి): ఎన్నికల సమయంలో పలు హామీలను ఇచ్చిన మంత్రి శ్రీధర్‌బాబు నియోజకవర్గ అభివృద్ధిపై చిన్నచూపు చూస్తున్నారని బీజేపీ అనుబంధ ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పూసాల రాజేంద్ర ప్రసాద్ ఆరోపించారు. మండల కేంద్రంలో బుధవారం బీజేపీ నాయకులతో కలిసి ఆయన విలేకరులతో మాట్లాడారు. కాటారం నుంచి కొయ్యూరు వరకు రహదారి నిర్మాణం ఇప్పటికీ పూర్తికాకపోవడంతో ప్రయాణికులు, వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ఎన్నికలప్పుడు ఇసుక లారీలను బంద్ చేస్తామని చెప్పి, ఇప్పుడు ప్రాణాలు పోతున్నా పట్టించుకోవడం లేదని విమర్శించారు. రైతు భరోసా నిధులను రైతుల ఖాతాల్లో వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఆయన వెంట బీజేపీ జిల్లా నాయకులు బొమ్మన భాస్కర్‌రెడ్డి, బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి పాగె రంజిత్‌కుమార్, ఓబీసీ మోర్చా మండల అధ్యక్షుడు జిల్లెల్ల శ్రీశైలం, నాయకులు మంత్రి సునీల్, బొంతల రవీందర్ ఉన్నారు.

కొనసాగుతున్న ఉపాధి పనుల గుర్తింపు

మల్హర్, అక్టోబరు 23: మండల వ్యాప్తంగా అన్ని గ్రామపంచాయతీల్లో ఉపాధి హామీ పనుల గుర్తింపు కార్యక్రమం కొనసాగుతున్నట్లు ఏపీవో హరీశ్ తెలిపారు. సాగు నీటి కాల్వల్లో మొక్కలు తొలగించడం, చెరువుల్లో పూడికతీతతో పాటు పలు పనుల గుర్తింపు కార్యక్రమం సాగుతున్నట్లు వివరించారు.

అధికారులు అందుబాటులో ఉండాలి

అదనపు కలెక్టర్ విజయలక్ష్మి


బోరును పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్

టేకుమట్ల, అక్టోబరు 23 (ఆంధ్రజ్యోతి): అన్ని శాఖల అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండాలని భూపాలపల్లి అదనపు కలెక్టర్ ఎల్.విజయలక్ష్మి ఆదేశించారు. మండలంలో 2022-24 ఆర్థిక సంవత్సరాలలో జిల్లా పరిషత్ నిధుల ద్వారా చేసిన అభివృద్ధి పనులను ఆమె బుధవారం పరిశీలించారు. అనంతరం ఎంపీడీవో కార్యాలయంలో వివిధ శాఖల అధికారులతో సమావేశమయ్యారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సబ్ సెంటర్‌ను సందర్శించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆమె వెంట ఎంపీడీవో అనిత, ఎంపీవో సురేష్, వివిధ శాఖల అధికారులు తదితరులు ఉన్నారు.

కరాటేలో బంగారు పతకాలు


కరాటేలో ప్రతిభకనబర్చిన విద్యార్థులు

ఏటూరునాగారం, అక్టోబరు 23 (ఆంధ్రజ్యోతి): స్కూల్ గేమ్స్ కరాటే పోటీల్లో ఏటూరునాగారం కరాటే అకాడమీకి చెందిన విద్యార్థులు ప్రతిభ కనబర్చి బంగారు పతకాలు సాధించారు. ఈ మేరకు కరాటే మాస్టర్లు ఎమ్డీ. అబ్బు, హుస్సేన్ తెలిపారు. ఉమ్మడి వరంగల్ జోనల్ లెవల్ స్కూల్ గేమ్స్‌లో అండర్-14 కరాటే పోటీలను హనుమకొండలో ఇటీవల నిర్వహించారు. ఇందులో ఏటూరునాగారం మండల కేంద్రానికి చెందిన వసంత విశాల్ సాయి, సహస్ర, లక్ష్మి, వరుణ్, జాహ్నవి, సంతోష్, ప్రశాంత్, మహేష్, నిహారిక ప్రతిభను చాటారు. నవంబరు 2వ తేదీన సంగారెడ్డిలో నిర్వహించే రాష్ట్ర స్థాయి పోటీల్లో వీరు పాల్గొననున్నారు.

అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్ స్థలానికి ట్రెంచ్ తవ్వకాలు

కాటారం, అక్టోబరు 23(ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని కాటారం రెవెన్యూ గ్రామ శివారు సర్వే నెంబర్ 49లో ఉన్న తిమ్మన్నకుంటలో ఏటీసీ (అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్)కోసం కేటాయించిన ఎకరం స్థలానికి బుధవారం అధికారులు ట్రెంచింగ్ పనులు చేయించారు. ఇటీవల సర్వే చేయించి హద్దులు పెట్టిన స్థలం చుట్టూ ఎక్స్‌కావేటర్‌తో పోలీస్ బందోబస్తు మధ్య ట్రెంచ్ తవ్వకాలు జరిపారు. పలువురు మహిళలు, గ్రామస్థులు తమ పట్టా భూమి సర్వే చేసి తమకు చూపించాలని ట్రెంచ్ పనులను అడ్డుకోవడానికి రాగా కాటారం, మహాముత్తారం ఎస్సైలు అభినవ్, మహేందర్‌కుమార్ ఆధ్వర్యంలో పోలీసులు వారిని పక్కకు తొలగించారు. కొందరు మహిళలు ఎక్స్‌కావేటర్ బకెట్‌పైకి ఎక్కి గొడవ చేస్తుండటంతో డబ్ల్యూపీసీలు వారిని పోలీస్‌స్టేషన్‌కు తీసుకెళ్లి అనంతరం వదిలేశారు. ఈ సందర్భంగా తహసీల్దార్ నాగరాజు, ఎస్సైలు మాట్లాడుతూ ప్రభుత్వభూమిలో ఏటీసీ నిర్మాణం కోసం స్థలం కేటాయించారని పట్టా భూమి సర్వే విషయం కలెక్టర్ దగ్గరికి వెళ్లి విన్నవించుకోవాలని సూచించారు. ఎకరం స్థలం చుట్టూ ట్రెంచ్ పనులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఐటీఐ ప్రిన్సిపాల్ భిక్షపతి, ఐటీఐ, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఇసుక అక్రమార్కుల్లో గుబులు

భయంతో ఎక్కడపడితే అక్కడే డంపింగ్ ● బుకింగ్ చేసుకునేందుకు ముందుకురాని వైనం


మూడు రోజుల క్రితం మహదేవపూర్ శివారు ప్రాంతంలో డంప్ చేసిన ఇసుక కుప్పలు(ఫైల్)

మహదేవపూర్ రూరల్, అక్టోబరు 23 (ఆంధ్రజ్యోతి) : ఇసుకాసూరుల్లో వణుకు మొదలైంది. జీరో దందాతో పాటు అధికలోడుతో ఇసుక అక్రమ రవాణాకు పాల్పడే వారి గుండెల్లో రైళ్లు పరుగెడుతున్నాయి. ఏక్షణాన పట్టుబడుతామోననే ఆందోళనతో ఇసుక లోడింగ్ చేసుకునేందుకు ముందుకు రావడం లేదు. నాలుగు రోజులుగా భూపాలపల్లి జిల్లాలోని ఇసుక రీచుల్లో ఈ పరిస్థితి నెలకొంది.నెలకొన్న పరిస్థితి.

వారం రోజుల్లో ఎనిమిది లారీలు

వారం రోజుల క్రితం ఎల్‌అండ్‌టీ రోడ్డు మార్గంలో బెగ్లూర్‌కు చెందిన దోమల రమేష్ అనే వ్యక్తి ఇసుక లారీ వేగానికి బలయ్యాడు. దీంతో మీడియాలో ఇసుక లారీలపై ప్రత్యేక కథనాలు వచ్చాయి. దీంతో రంగంలోకి దిగిన పోలీసులు అక్రమంగా ఇసుక తరలిస్తున్న లారీలపై ప్రత్యేక దృష్టి సారించారు. నిత్యం ఓవర్‌లోడ్, జీరో దందా చేసే లారీల నిర్వాహకులను టార్గెట్ చేస్తూ తనికిఖీలను ముమ్మరం చేశారు. మహదేవపూర్ సర్కిల్ పరిధిలో ఓవర్‌లోడ్‌తో వెళ్తున్న ఏడు లారీలను పట్టుకున్నారు. కాటారం సర్కిల్ పరిధిలో వేబిల్లులు(జీరో) లేకుండా ఇసుక తరలిస్తున్న ఒక లారీని స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేశారు. మూడు రోజుల వ్యవధిలో ఎనిమిది లారీ పట్టుబడటంతో ఇసుకాసురులు జంకుతున్నారు.

లోడింగ్‌కు ముందుకురాని వైనం

వారం రోజుల వ్యవధిలో భూపాలపల్లి జిల్లాలోని నాలుగు ఇసుక క్వారీల్లో 1,699 ఆర్డర్లు బుకింగ్ కాగా మంగళవారం ఐదు మాత్రమే వచ్చాయి. నాలుగు ఇసుక క్వారీలకు కేవలం రెండు క్వారీల్లో ఇసుక క్వాంటిటీని అందుబాటులో ఉంచగా ఆరెండింటిలోనూ కేవలం ఐదు ఆర్డర్లు రావడం చర్చనీయాంశంగా మారింది. వారం రోజుల క్రితం వచ్చిన ఆర్డర్లలోనూ సగానికి పైగా లోడింగ్ కానప్పటికీ పోలీసుల నిత్యం తనిఖీల నేపథ్యంలో లోడింగ్‌కు సైతం ముందుకు రావట్లేదని తెలుస్తోంది. రెండు రోజుల క్రితం కాటారంలో వేబిల్లులు లేకుండా లారీ పట్టుబడటంతో అప్రమత్తమైన అక్రమార్కులు మహదేవపూర్ శివారు ప్రాంతంలోని అయ్యప్ప స్వామి ఆలయ ఆవరణలో ఇసుకను డంప్ చేసి పరారయ్యారు. అయితే అధికార పార్టీకి చెందిన ఓ నాయకుడే ఈపని చేసి ఉంటాడనే ప్రచారం జరుగుతోంది. ఇదిలా ఉండగా గుర్తుతెలియని వ్యక్తి ఇసుకను డంప్ చేసి పారిపోయినట్లు పోలీసులు అనుమానిస్తున్నారు.

పైరవీల్లో నాయకులు

తనిఖీల్లో జీరోతో పాటు అధికలోడుతో వెళ్తున్న లారీలు పట్టుబడటంతో వాటిని గట్టెక్కించేందుకు అధికార పార్టీకి చెందిన నాయకులు పైరవీలు చేస్తున్నట్లు తెలిసింది. మంగళవారం తెల్లవారుజామున మండలానికి చెందిన ఓ నాయకుడి నాలుగు లారీలు అధికలోడుతో వెళ్తూ పట్టుపడగా మండల కేంద్రానికి చెందిన పలువురు అధికార పార్టీ నాయకులతో పైరవీలకు దిగినట్లు తెలిసింది. పార్టీలో పేరు మోసిన నలుగురు నాయకులతో స్థానిక పోలీసులకు ఫోన్ చేయించి లారీలను విడిపించేందుకు ఆ నాయకుడు తీవ్రప్రయత్నాలు చేసినట్లు తెలిసింది. అయితే.. ఆ నాయకుడు ప్రతిపక్షానికి ప్రధాన నాయకుడు కావడం, ఆయన కోసం అధికారపక్షానికి చెందిన నాయకులు పైరవీలు చేయడం మండలంలో చర్చనీయాంశమైంది. సదరు నాయకుడు గతంలో అధికార పార్టీ నాయకులపై చేసిన ఆరోపణలనూ స్థానికులు గుర్తు చేసుకుంటున్నారు.

కఠినంగా వ్యవహరిస్తేనే...

ధనపు లోడుతో పాటు జీరో దందాకు పాల్పడుతున్న ఇసుక లారీలపై కఠినంగా వ్యవహరిస్తే అక్రమ ఇసుక దందాకు తెరపడే అవకాశం ఉందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. ఉన్నతాధికారులు కఠినంగా వ్యవహరిస్తే ఇసుక దందా ఆగడంతో పాటు గండి పడుతున్న ప్రభుత్వ ఆదాయం పెరిగే అవకాశం ఉందని పలువురు అంటున్నారు. అధిక లోడుతో ధ్వంసమయ్యే రోడ్లు సైతం బాగుంటాయని అభిప్రాయ పడుతున్నారు.

ధాన్యం సేకరణలో అధికారులు జాగ్రత్తలు పాటించాలి

ములుగు కలెక్టర్ దివాకర


అవగాహన కార్యక్రమంలో మాట్లాడుతున్న కలెక్టర్ దివాకర

ములుగు కలెక్టరేట్, అక్టోబరు 23 (ఆంధ్రజ్యోతి): ఖరీఫ్ వరి ధాన్యం సేకరణకు అన్ని జాగ్రత్తలు పాటించాలని సంబంధిత అధికారులను కలెక్టర్ టి.ఎస్.దివాకర ఆదేశించారు. వానాకాలం ధాన్యం కొనుగోళ్లపై కలెక్టరేట్ సమావేశ మందిరంలో బుధవారం అవగాహన, శిక్షణ కార్యక్రమం జరిగింది. కలెక్టర్ ఆయన పాల్గొని మాట్లాడుతలలూ ప్రభుత్వం మద్దతుధ'ర క్వింటాల్ గ్రేడ్-ఏ రకానికి రూ.2320, సాధారణ రకానికి రూ.2,300, సన్నరకానికి అదనంగా రూ.500 చెల్లించడం జరుగుతుందని అన్నారు. కొనుగోలు కేంద్రాల వద్ద సన్నధాన్యం, దొడ్డు ధాన్యం వేర్వేరుగా కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని, కొనుగోలు కేంద్రంలో సన్నధాన్యం నింపే గోనెసంచులను ఎర్రదారంతో కుట్టివేసి ఎస్ అనే అక్షరం ముద్రించాలని, దొడ్డుధాన్యం నింపే గోనె సంచులను ఆకుపచ్చ దారంతో కుట్టి సన్నధాన్యం, దొడ్డుధాన్యాన్ని వేర్వేరు లారీల్లో నింపి రైస్‌మిల్లులకు రవాణా చేయాలన్నారు. జిల్లాలో మొత్తం 178 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. అందులో 162 సన్నరకం ధాన్యం కొనుగోలు కేంద్రాలు, మిగతావి దొడ్డురకం ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాట చేయనున్నామని అన్నారు. రెండు ఒకే కేంద్రంలో కొనుగోలు చేయడం కుదరదని అన్నారు. కొనుగోలు కేంద్రాల వద్ద తాగునీరు, టెంట్లు ఏర్పాటు చేయాలని, వరిసేకరణ కేంద్రాల్లో వ్యవసాయశాఖ అధికారులు, పౌరసరఫరాల అధికారులు సమన్వయంతో సమష్టిగా పనిచేసి వరి ధాన్యం సేకరణ సజావుగా జరిగేలా చూడాలన్నారు. ధాన్యం సేకరణ కేంద్రాల్లో తేమ మిషన్లు అందుబాటులో ఉండేవిధంగా చూసుకోవాలని అన్నారు. గోనెసంచులు సమృద్ధిగా అందుబాటులో ఉండేలా చూసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు సీహెచ్.మహేందర్‌జీ, సంపత్‌రావు, జిల్లా కోఆపరేటివ్ అధికారి సర్దార్‌సింగ్, డీసీఎస్‌వో షాఫైజుల్ హుస్సేనీ, డీఎంసీఎస్ రాంపతి, ఎఫ్‌సీఐ డివిజనల్ మేనేజర్ ప్రకార్‌వర్మ, జిల్లా వ్యవసాయ అధికారి సురేష్‌కుమార్, ఎంపీఐ కిషోర్ బాబు, ఎల్‌డీఎం జయప్రకాష్, తహసీల్దార్లు, ఐకేపీ, జీసీసీ లీగల్ మెట్రాలజీ, కార్మికశాక, రవాణాశాఖ, రైస్‌మిల్లర్లు, ట్రాన్స్‌పోర్టు కాంట్రాక్టర్లు, కొనుగోలు కేంద్రాల ఇన్‌చార్జిలు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ సెంటర్‌ను

తనిఖీ చేసిన కలెక్టర్

భూపాలపల్లి కృష్ణకాలనీ, అక్టోబరు 23 (ఆంధ్రజ్యోతి): భూపాలపల్లి మునిసిపాలిటీ పరిధిలోని హనుమాన్‌నగర్-2 అంగన్‌వాడీ సెంటర్‌ను కలెక్టర్ రాహుల్‌శర్మ బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. చిన్నారులు, గర్భిణులు, బాలింతలకు అందిస్తున్న పౌష్టికాహార వివరాలను అడిగి తెలుసుకున్నారు. అటెండెన్స్ రిజిస్టర్‌తో పాటు ఇత ర రికార్డులను పరిశీలించారు. సమయపాలనపై ఆరా తీశారు. నిబంధనలకు అనుగుణంగా సెంటర్ల నిర్వహణ కొనసాగించాలని ఆదేశించారు. ఏమైనా అవకతవకలకు పాల్పడితే చర్యలు తప్పవని హెచ్చరించారు. కలెక్టర్ వెంట మునిసిపల్ కమిషనర్ రాజేశ్వర్‌రావు ఉన్నారు.


అంగన్‌వాడీ సెంటర్‌ను పరిశీలిస్తున్న కలెక్టర్ రాహుల్ శర్మ

రామప్పను సందర్శించిన

అమెరికా దేశస్థురాలు


రామప్ప ఆలయంలో షెర్లీ

వెంకటాపూర్, అక్టోబరు 23 (ఆంధ్రజ్యోతి): మండ లంలోని రామప్ప దేవాల యాన్ని అమెరికా దేశస్థు రాలు షెర్లీ బుధవారం సందర్శించారు. ముందుగా ఆమె రామలింగేశ్వర స్వా మిని దర్శించు కోగా అర్చకులు పూజలు నిర్వహించి తీర్థప్రసా దాలు అందజేశారు. ఆలయంలోని శిల్పకళా సంపదను వీక్షించిన షెర్లీ అబ్బురపడ్డారు. రామప్ప ఆలయ చరిత్ర, విశిష్టత గురించి గైడ్‌ల ద్వారా తెలుసు కొని మంత్రముగ్ధులయ్యారు. అనంతరం సరస్సు వద్దకు చేరుకుని ప్రకృతి అందాలను తిలకించారు.

బాధిత కుటుంబాలకు

పుట్ట మధు పరామర్శ


మహాముత్తారం మండలం మహబూబ్‌పల్లిలో బాధిత కుటుంబాన్ని పరామర్శిస్తున్న పుట్ట మధు

మహాముత్తారం, అక్టోబరు23 (ఆంధ్రజ్యోతి): మండలంలోని పలువురు బాధిత కుటుంబాలను మంథని మాజీ ఎమ్మెల్యే, బీఆర్‌ఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జి పుట్ట మధు బుధవారం పరామర్శించారు. ఆయన వెంట మాజీ జడ్పీటీసీ మండల రాజిరెడ్డి, మాజీ ఎంపీటీసీ శ్రీపతి సురేష్‌గౌడ్, బీఆర్‌ఎస్ నాయకుడు సత్తిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

● కాటారం (ఆంధ్రజ్యోతి): మండలంలోని పలు గ్రామాల్లో పుట్ట మధు బుధవారం పర్యటించారు. పలు బాధిత కుటుంబాలను పరామర్శించారు. ఆయన వెంట బీఆర్‌ఎస్ మండల ఇన్‌చార్జి జోడు శ్రీనివాస్, యూత్ మండల అధ్యక్షుడు రామిళ్ల కిరణ్, నాయకులు ఊర వెంకటేశ్వర్‌రావు, నరివెద్ది శ్రీనివాస్, పంతకాని సడవలి, జక్కు శ్రావణ్, గాలి సడవలి, తైనేని సతీష్ తదితరులు ఉన్నారు.

సంక్షిప్త వార్తలు

నేటి సమావేశానికి రండి

అన్ని కులాల ప్రతినిధులకు కలెక్టర్ విజ్ఞప్తి

ములుగు కలెక్టరేట్, అక్టోబరు 23 (ఆంధ్రజ్యోతి): ములుగు కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో గురువారం మధ్యాహ్నం 2 గంటలకు బీసీ సంక్షేమశాఖకు సంబంధించి జరిగే సమావేశానికి అన్ని కులాల ప్రతినిధులు హాజరుకావాలని కలెక్టర్ టీఎస్.దివాకర బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మిగతా సమాచారం కోసం 7981152070 నంబర్‌ను సంప్రదించాలని ఆయన సూచించారు.

నల్లగుంట వాసుల సమస్యలు పరిష్కరిస్తాం

వెంకటాపూర్, అక్టోబరు 23 (ఆంధ్రజ్యోతి): మండలంలోని నల్లగుంట వాసుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని ములుగు సీఐ శంకర్ అన్నారు. బుధవారం గ్రామంలో పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా స్థానిక ఎస్సై జక్కుల సతీష్ ఆధ్వర్యంలో పోలీస్ గ్రామసభ జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న సీఐ శంకర్ మాట్లాడారు. గ్రామంలోని పంట పొలాల్లో వేలాడుతున్న విద్యుత్‌తీగలను విద్యుత్ అధికారులతో మాట్లాడి సరిచేయిస్తామని అన్నారు. గుడుంబా, గుట్కా, తదితర నిషేధిత మత్తుపదార్థాల నివారణకు చర్యలు చేపడతామని అన్నారు

చట్టాలపై విద్యార్థులకు అవగాహన

చిట్యాల, అక్టోబరు23 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో షీటీమ్ ఆధ్వర్యంలో నూతన చట్టాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ప్రిన్సిపాల్ శ్రీదేవి అధ్యక్షతన ఈ కార్యక్రమం జరిగింది. షీ టీమ్ ఎస్సై ఖాన్ విద్యార్థులకు పలు సూచనలు చేశారు. షీటీమ్ సిబ్బంది, కళాశాల లెక్చరర్లు పాల్గొన్నారు.

'క్వాలిటీ' ఉద్యోగుల సమస్యలు పరిష్కరించండి : సీఐటీయూ

కాకతీయఖని, అక్టోబరు 23(ఆంధ్రజ్యోతి): సింగరేణి క్వాలిటీ డిపార్టుమెంటులో పనిచేస్తున్న ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని సీఐటీయూ భూపాలపల్లి బ్రాంచి కార్యదర్శి రాజయ్య బుధవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. బొగ్గు ఉత్పత్తి చేయడంలో కార్మికుల పాత్ర ఎంత ఉందో వారు తీసిన బొగ్గు నాణ్యత తగ్గకుండా చూడడంలో క్వాలిటీ ఉద్యోగుల పాత్ర అంతే ఉందని పేర్కొన్నారు. అలాంటి వారికి ఉత్తమ ఉద్యోగులుగా గుర్తింపు దక్కడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. కేటగిరీ-2 శాంప్లింగ్ మజ్దూర్లుగా కాకుండా ఖాళీలతో సంబంధం లేకుండా శాంప్లింగ్ అసిస్టెట్లుగా ప్రమోషన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు.

తాగునీటి ఎద్దడిపై సమీక్ష

వాజేడు, అక్టోబరు 23 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో బుధవారం జీపీ కార్యదర్శులతో తాగునీటి సమస్యలపై ఎంపీడీవో విజయ, ఎంపీవో శ్రీకాంత్ నాయుడు, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ శైలజ సమీక్ష నిర్వహించారు. రానున్న వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని ఇప్పటి నుంచే తాగు నీటి సమస్యలు రాకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. పంచాయతీల్లో పనిచేయని చేతిపంపులు, మోటార్లను గుర్తించి తక్షణమే మరమ్మతులు చేయించే విధంగా చర్యలు చేపట్టాలన్నారు.

గాలికుంటు టీకాల పంపిణీ

మొగుళ్లపల్లి, అక్టోబరు 23 (ఆంధ్రజ్యోతి): మండలంలోని రంగాపురం, బంగ్లపల్లి గ్రామాల్లోని పశువులకు గాలికుంటు నివారణ మందు పంపిణీ కార్యక్రమం బుధవారం జరిగింది. పశువైద్యాధికారి రాకేష్ మాట్లాడుతూ పశువులకు టీకాల పంపిణీ వచ్చేనెల వరకు జరుగుతుం దని, దీన్ని సద్వి నియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అసి స్టెంట్ వెటర్నరీ డాక్టర్ శారద, గోపాలమిత్రలు శ్రీనివాస్, చిరంజీవి, తిరుపతి పాల్గొన్నారు.

జీపీ మండల కమిటీ అధ్యక్షుడిగా రాజశేఖర్



తాడ్వాయి, అక్టోబరు 23 (ఆంధ్రజ్యోతి): పంచాయతీ కార్యదర్శుల మం డల కమిటీ నూతన అధ్యక్షుడిగా రేగ రాజశేఖర్ ఎన్నికయ్యారు. బుధవారం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శుల మండలస్థాయి కార్యవర్గ సమావేశం తెలంగాణ పంచాయతీ కార్యదర్శుల సెంట్రల్ ఫోరం జిల్లా అధ్యక్షుడు పిట్టల రవి ఆధ్వర్యంలో జరిగింది. ఈసందర్భంగా పంచాయతీ కార్యదర్శుల మండల కమిటీని ఎన్నుకు న్నారు. మండల అధ్యక్షుడిగా రేగ రాజశేఖర్ (తాడ్వాయి), ఉపాధ్య క్షుడిగా కొర్నిబెల్లి సతీష్(మేడారం), కార్యదర్శిగా సునీల్(ఊరట్టం)తోపాటు సభ్య లుగా శారద, ప్రశాంత్, ధర్మేందర్, రమేష్‌లు ఎన్నికయ్యారు. ఈ కార్యక్ర మంలో మండలంలోని పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

సీఎంఆర్‌ఎఫ్ చెక్కుల అందజేత

గోవిందరావుపేట, అక్టోబరు 23 (ఆంధ్రజ్యోతి): మండలంలోని గోవిందరావుపేట, పస్రా, కర్లపల్లి గ్రామాల్లో అనారోగ్యంతో బాధపడుతూ శస్త్ర చికిత్స చేయించుకున్న ఏడుగురు బాధితులకు కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పాలడుగు వెంకటకృష్ణ బుధవారం ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను పంపిణీ చేశారు. చెక్కులు అందుకున్న వారిలో బానోత్ కమలమ్మ, ఎం.అరుణ, డి.భవాని, ఇల్లందుల సాయిబాబా, గుండెబోయిన మల్లయ్యయ, సోముల స్వరూప, మాచర్ల భువనేశ్వరి ఉన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు రస్పూత్ సీతారాంనాయక్, కణతల నాగేందర్‌రావు, జెట్టి సోమయ్య, పులుగుజ్జు వెంకన్న, సూరపనేని సాయిబాబా, దేపాక కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

పేదలకు నిత్యావసర సరుకుల పంపిణీ

వెంకటాపురం, అక్టోబరు 23 (ఆంధ్రజ్యోతి): మండలకేంద్రంలో కాఫెడ్ స్వచ్ఛందసేవా సంస్థ ఆధ్వర్యంలో నిరుపేద కుటుంబాలకు బుధవారం నిత్యావసర సరుకుల పంపిణీ జరిగింది. ముఖ్య అతిథులుగా పాల్గొన్న స్థానిక సీఐ బండారి కుమార్, ఎస్సై కొప్పుల తిరుపతిరావు వెంకటాపురం, వాజేడు మండలాల్లోని 300 నిరుపేద కుటుంబాలకు బియ్యం, నూనె, కూరగాయలు, దుప్పట్లు, తదితర నిత్యావసర వస్తువులను పంపిణీ చేశారు. కాఫెడ్ స్వచ్ఛందసంస్థ డైరెక్టర్ లూర్థురాజు, సఖి కౌన్సిలర్ కల్పన, ఎల్‌సీపీవో సంజీవ, కాంగ్రెస్‌పార్టీ మండల అధ్యక్షుడు సయ్యద్ హుస్సేన్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు చిడెం సాంబశివరావు, సంస్థ కోఆర్డినేటర్లు గొంది హనుమంతు, కామేష్, ప్రశాంత్, నరేష్, ప్రసాద్, భాస్కర్, పద్మ, ఉష, తదితరులు పాల్గొన్నారు.

గోదారమ్మ పరవళ్లు


కాళేశ్వరం వద్ద గోదావరి ప్రవాహం

మహదేవపూర్, అక్టోబరు 23 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని కాళేశ్వరం త్రివేణి సంగమం వద్ద గోదావరి బుధవారం ఒక్కసారిగా పెరిగింది. దిగువన ఉన్న సుందిళ్ల, ఎల్లంపేట ప్రాజెక్టుల వద్ద గేట్లు ఎత్తివేయడంతో ఉన్నట్టుండి ప్రవాహం ఉధృత మైంది. 56వేల క్యూసెక్కుల నీరు త్రివేణి సంగమం మీదుగా ప్రవహిస్తోంది. ఈ క్రమంలో కాళేశ్వరం వద్ద మెట్ల వద్దకు నీళ్లు చేరుకున్నాయి. నిండు కుండలా గోదావరి ప్రవాహం ఉండటంతో పోలీసులు, అధికారులు నదీ లోపలికి ఎవరూ వెళ్లొద్దని హెచ్చరికలు జారీ చేశారు.

ఓసీ-3 వద్ద గుర్రంపేట వాసుల నిరసన


ఓపెన్‌కాస్టు వద్ద నిరసన తెలుపుతున్న గుర్రంపేట ఎస్సీకాలనీవాసులు

గణపురం, అక్టోబరు 23 (ఆంధ్రజ్యోతి): మండలంలోని ఓపెన్‌కాస్టు-3 ప్రభావిత ప్రాంతమైన గుర్రంపేట ఎస్సీకాలనీ వాసులు ఓసీ-3 వద్ద బుధవారం నిరసనకు దిగారు. బ్లాస్టింగ్‌లతో తమ ఇళ్లు బీటలు వారుతున్నాయని ఆందోళన చేపట్టారు. ఓపెన్‌కాస్టు వద్ద టెంట్ వేసుకుని బైఠాయించారు. తమ కాలనీని ఆర్‌అండ్‌ఆర్ ప్యాకేజీ కింద స్వాధీనం చేసుకొని తమను మరో చోట తరలించాలని డిమాండ్ చేశారు. బ్లాస్టింగ్‌లతో ఇళ్లు బీటలు వారడమే కాకుండా దుమ్మూధూళితో అనారోగ్య సమస్యలు ఎదురవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. అక్కడకు చేరుకున్న ఓసీ-3 పీవో ఈ సమస్యను సింగరేణి యాజమాన్యం దృష్టికి తీసుకెళ్తామని హామీ ఇవ్వడంతో కాలనీవాసులు శాంతించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్థులు దూడపాక శంకర్, రత్నం శ్రీను, వేణు, శ్రీకాంత్, రాకేష్, నరేష్, శంకర్, దేవేందర్, రవి, మధు, రాజు, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

వైద్యాధికారిపై బీఆర్‌ఎస్ ఫిర్యాదు

కాటారం, అక్టోబరు 23(ఆంధ్రజ్యోతి): స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ మౌనికపై డీఎంహెచ్‌వోకు బీఆర్‌ఎస్ మండల ఇన్‌చార్జి జోడు శ్రీనివాస్ బుధవారం ఫిర్యాదు చేశారు. విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని, సబ్ సెంటర్ల వైద్యులతో పీహెచ్‌సీలో డ్యూటీలు చేయిస్తూ వైద్యాధికారి డ్యూటీలు సరిగా చేయడం లేదని ఆరోపించారు. ఎమర్జెన్సీ డెలివరీ కేసులను సైతం వైద్య సిబ్బందితో చేయిస్తూ గర్భిణుల ప్రాణాలతో చెలగాటమాడు తున్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు.

స్వేరోస్ సదస్సును విజయవంతం చేయాలి



పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న డీఎస్పీ తదితరులు

భూపాలపల్లిటౌన్, అక్టోబరు 23 (ఆంధ్రజ్యోతి): స్వేరోస్ జాతీయ సదస్సును విజయవంతం చేయాలని ఆ సంఘం జిల్లా కోకన్వీనర్ గుర్రం నాగరాజు కోరారు. ఈ మేరకు బుధవారం పోలీస్ హెడ్‌క్వార్టర్స్‌లో పోస్టర్‌ను డీఎస్పీ సంపత్‌రావు, సీఐ నరేష్ చేతుల మీదుగా విడుదల చేశారు. ఈ సందర్భంగా నాగరాజు మాట్లాడుతూ ఈ నెల 27న సిద్దిపేటలో స్వేరోస్ నేషనల్ కన్వెన్షన్ సమావేశం నిర్వహించతలపెట్టినట్లు తెలిపారు. ఈ సదస్సులో అక్షరం, ఆర్థికం, ఆరోగ్యం అనే అంశాలపై వక్తలు మాట్లాడతారని తెలిపారు. జిల్లా నుంచి వందలాదిగా తరలిరావాలని కోరారు. ఈకార్యక్రమంలో నాయకులు కడపాక అనిల్, రాజు పాల్గొన్నారు.